






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం 2, సెప్టెంబర్, 2025










కాళేశ్వరంపై నిరసన కార్యక్రమాన్ని వేరువేరుగా నిర్వహించిన రెండు గ్రూపులు

# ఇల్లందు బిఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గ విభేదాలు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు బిఆర్ఎస్ కార్యకర్తలు రెండు గ్రూపులుగా విడిపోయి అధిష్టాన వర్గం ఇచ్చిన నిరసన కార్యక్రమాన్ని విడివిడిగా నిర్వహించడంతో ఒకేసారి వర్గ విభేదాలు బగ్గు ఉన్నాయి. కాలేశ్వరం ప్రాజెక్టుపై పార్టీ అధిష్టాన వర్గం ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని వర్గాలు వేరువేరుగా నిర్వహించడం పట్టణంలో చర్చనీయమైంది.

వివరాలు 2 లో..





- నిర్దేశిత లక్ష్యం మేరకు ఓపెన్ స్కూల్లో మహిళలను జాయిన్ చేయాలి
- పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన స్థలాలను ఎంపిక చేయాలి
- ఇందిరా మహిళా శక్తిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

# మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా శక్తిపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, కొత్త స్వశక్తి సంఘాల ఏర్పాటు,

2లో



# లారీ బస్సు ఢీ

## 15 మందికి గాయాలు

2లో





**సూర్య మేజర్ న్యూస్ వైరా :** ఖమ్మం. జిల్లా వైరా మండలం స్టేజి పినపాక బ్రిడ్జి వద్ద ఎదురుగావస్తున్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి మణుగూరు నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు వైరా నుంచి తల్లాడవైపు ఎదురుగా వస్తున్న లారీని అతివేగంగా ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి దీంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.



# రోడ్లపై నాట్లు వేస్తున్న గ్రామ ప్రజలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలం పోలిశెట్టి గూడెం గ్రామపంచాయతీ డాక్యతండ గ్రామం లో పోలిశెట్టి గుడానికి వెళ్లే దారి బురద మయంగా ఉండటంతో అక్కడి గ్రామస్తులు అయినా తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం కమిటీ మెంబెర్ డాక్యతండా గ్రామానివాసి అయినా మాలోత్ వెంకటేశ్వర్లు వరి నాట్లు వేసి నిరసన తెలపడం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఇప్పటికీ రోడ్డు మరమ్మతులు చేయడం లేదని నిరసన తెలపడం జరిగింది.

## వరద, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో

# పర్యటించండి



- నష్ట నివారణ చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి
- పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- దెబ్బతిన్న కల్వర్టులు, వంతెనలు, రోడ్లు, విద్యుత్ లైన్ల పునర్నిర్మాణం తక్షణమే ప్రారంభించాలి
- హైదరాబాద్ నుంచి ఫోన్‌లో ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని ప్రభుత్వ శాఖల అధికారులను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. హైదరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే సోమవారం మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతి, పోలిసు, రెవెన్యూ తదితర జిల్లా, డివిజన్ అధికారుతో ఫోన్‌లో మాలాడారు. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గంలోని

2లో



# ఈ నెల 3న చంద్రుగొండకి సీఎం...?

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ
- సభ స్థలంలో ఏర్పాటైన భారీ షెడ్ నిర్మాణాలు
- ముఖ్యమంత్రి రాక తేదీపై సర్వత్ర ఉత్కంఠ
- సభా ప్రాంగణం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

2లో

# ముంపు సమస్యకు శాశ్వతంగా పరిష్కరించండి



- నష్టపోయిన పేదలకు పరిహారం, పునరావాసం కల్పించాలి
- ధ్వంసమైన రోడ్లు, డ్రైన్ల పునర్నిర్మాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిపిఐ ప్రతినిధు బృందం

2లో

## ఈనెల 3న చంద్రుగొండ కి సీఎం...?




**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ**

**సభ స్థలంలో ఏర్పాటైన భారీ షెడ్ నిర్మాణాలు**

**ముఖ్యమంత్రి రాక తేదీపై సర్వత్ర ఉత్కంఠ**

**సభా ప్రాంగణం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు ముందు వరుసలో ఉండడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 21న ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవానికి వస్తున్నారని అనంతరం లక్ష మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందని గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించిన విషయం విధితమే. ఈ క్రమంలో అనివార్య కారణాలవల్ల పర్యటన ఆగిపోవడంతో తిరిగి 30న సీఎం రానున్నారని ప్రచారం జోరందుకుంది. అయితే ఆ తేదీన కూడా రద్దవ్వడంతో ఈనెల 3న సీఎం వస్తున్నారన్న ఊహాగానాల మధ్య పర్యటన ఏర్పాట్లు వేగవంతంగా సాగుతున్నాయి. సోమవారం భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ బెండలపాడు గ్రామాన్ని సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, పైలాన్ పనులను పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులను పనులు వేగవంతంగా పూర్తి చేసే విధంగా ఆదేశాలు ఇచ్చారు. అనంతరం సభా ప్రాంగణం వద్దకు చేరుకొని ఏర్పాట్లను పరిశీలించారు. అయితే సీఎం రాక తేదీపై స్పష్టత ఇవ్వకపోవడంతో మళ్లీ ముఖ్యమంత్రి రాకపై ఉత్కంఠ నెలకొంది. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నిరుత్సాహం మొదలైంది ఇప్పటివరకు షెడ్యూలు కన్ఫామ్ కాకపోవడంతో మూడో తారీకు అయినా సీఎం రేవంత్ రెడ్డి వస్తారా లేదా అన్న చర్చ మండలంలో జోరందుకుంది.

## ఇల్లందు బిఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గ విభేదాలు

మొదటి పేజీ తరువాయి

ఈనెల రెండవ వారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఖమ్మం పట్టణానికి విచ్చేస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆదివారం నాడు టేకులపల్లి మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అయితే సమావేశానికి ముందే ఎమ్మెల్యే భర్త హర్సింగ్ నాయక్ కు ఉద్యమ నాయకులు దిండిగల రాజేందర్ తో వచ్చిన పార్టీ కార్యకర్తలకు మధ్య మాట మాట పెరిగి ఒకరినొకరు దూషించుకోవడం జరిగింది. అనంతరం పార్టీ అధిష్టాన వర్గం పిలుపుమేరకు సోమవారం నాడు నిర్వహించిన కాలేశ్వరం ప్రాజెక్టు నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమ ఫౌండర్ సభ్యులు దిండిగాల రాజేందర్ తన అనుచరులతో కలిసి జగదంబ సెంటర్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిర్వహించారు. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హ ర్సింగ్ నాయక్ తన కార్యకర్తలతో కలిసి కొత్త బస్టాండ్ సెంటర్లోని డిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే టిఆర్ఎస్ లోని రెండు గ్రూపులు విడివిడిగా కార్యక్రమాన్ని నిర్వహించడంతో కార్యకర్తలు చల్లాచెదురుగా అయిపోయి ఇరువర్గాల ను ఆశ్రయించడం జరిగింది.

**అసలు కథ ఇది**

గత రెండు నెలల క్రితం ఇల్లందు నియోజకవర్గ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని స్థానిక ఐతా ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఆనాడు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ భర్త హర్సింగ్ నాయక్ వేదిక పైనుండి సూర్యాపేట కు చెందిన బంజారా సంగం నాయకుడు సంజీవ్ నాయక్ ను వేదిక పైకి పిలిచి కార్యకర్తలకు పరిచయం చేశారు. ఇకనుండి ఇల్లందు నియోజకవర్గంలో సంజీవ్ నాయక్ పనిచేస్తారని అన్నారు. కొన్ని రోజులు స్తబ్దంగా ఉన్న అనంతరం సంజీవ్ నాయక్ వర్గాన్ని ఏర్పాటు చేసుకుని పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి హరిప్రియ తో సంబంధం లేకుండా కార్యక్రమాలు నిర్వహించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆపదలో ఉన్న కొందరికి ఆర్థిక సాయం కూడా అందించారు. అయితే ఎమ్మెల్యే టికెట్ కోసం సంజీవ్ నాయక్ రంగంలోకి దిగినట్లు పార్టీ కార్యకర్తలు అనుకుంటున్నారు. అయితే పార్టీ కార్యకర్తలు కొందరు సంజీవ్ నాయక్ తో తిరుగుతూ ఎమ్మెల్యే టికెట్ వస్తుందని, సంజీవ్ నాయక్ కు పార్టీ అధిష్టాన వర్గం నాయకులు హామీ ఇచ్చినట్లు కూడా ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ ఇప్పటివరకు క్రమశిక్షణ కలిగిన పార్టీగా ఇల్లందు నియోజకవర్గంలో పేరు సంపాదించుకున్న టిఆర్ఎస్ రెండు వర్గాలుగా చీలిపోవడం కార్యకర్తలను విస్మయానికి గురిచేసింది. పార్టీ అధిష్టాన వర్గం కల్పించుకొని సమస్యలను పరిష్కరిస్తే బాగుంటుందని కొందరు కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

## ముంపు సమస్యకు శాశ్వతంగా పరిష్కరించండి




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం కార్పొరేషన్, పరిసర ప్రాంతాల్లో ముంపుకు గురైవుతున్న ప్రాంతాలను గుర్తించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అధికారులను కోరారు. భారీ వర్షాలతో ముంపుకుగురైన ఎస్‌సిబి నగర్, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో సోమవారం సిపిఐ ప్రతినిధిబృందం పర్యటించింది. బాధిత ప్రజలను కలుసుకొని జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల సమాచారం ఇచ్చి ప్రభావిత ప్రాంతాలకు రప్పించి పరిస్థితులను వివరించారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ భారీవర్షాలతో అంతర్గ రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ స్తంబాలు, కల్వర్టులు దెబ్బతిన్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, వర్షాలు కొనసాగితే మరింత ప్రమాదం పరిస్థితులు నెలకొంటాయని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని, పుననిర్మాణపనులు చేపట్టాలని కోరారు. ఇండ్లు కోల్పోయిన పేదలకు నష్టపరిహారం, ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచివుందని తక్షణమే వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి నిధ్యం అందించాలని కోరారు. సమస్యను స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని దృష్టికి తీసుకెళ్లామని, అత్యవస నిధులు మంజూరు చేయించి ముంపుసమస్యని పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారన్నారు. పాతకొత్తగూడెం,పెనుబల్లి బ్రిడ్జిని సందర్శించి ప్రమాదకర పరిస్థితులను పరిశీలించారు. కూనంనేని కృషితో పెనుబల్లి బ్రిడ్జి నిర్మాణానికి ఇటీవల రూ. 6.50కోట్లు సిఆర్ఆర్ మంజూరయ్యాయని, అక్టోబర్ లో పనులు ప్రారంభం అవుతాయని, వచ్చే వర్షాకాలం నాటికి పనులు పూర్తయి పెనుబల్లి బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుందన్నారు. ప్రతినిధిబృందం సాబీర్ పాషా వెంట నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సందెబోయిన శ్రీనివాస్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

మొదటి పేజీ తరువాయి

బ్యాంకు లింకేజీ రుణాలు, ఏకరూప దుస్తుల కుట్టు పనులు, ఎర్రుపాలెం, కల్లూరులో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు, పెట్రోల్ బంక్ ఏర్పాటు తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షిస్తూ పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ అక్షరాస్యత పెంచే దిశగా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించని మహిళలను గుర్తించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ లో నమోదు చేయాలని ఏపీఎం వారిగా లక్ష్యాలు కేటాయించడం జరిగిందని, రాబోయే సమావేశం నాటికి లక్ష్యాలు చేరుకోని ఏపిఎం లపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో సమావేశం నిర్వహించుకుని ప్రణాళిక ప్రకారం అడ్మిషన్‌లు నమోదు చేయాలని అన్నారు. జిల్లా సమాఖ్య సమావేశాలు రెగ్యులర్ గా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అర్బన్ ప్రాంతాల్లో అనువైన స్థలాలను ఎంపిక చేయాలని అన్నారు. సత్తుపల్లి పట్టణంలో ఎంపిక చేసిన స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు పనులు ప్రారంభం కావాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యం ప్రకారం నూతన స్వశక్తి మహిళా సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఎస్.హెచ్.జి. లో లేని మహిళలను గుర్తించి నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని, బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. మహిళా సంఘాల రుణాల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని, ఎన్.పి.ఏ. రికవరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, డిపిఎం, ఏపిఎంలు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## వరద, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించండి

మొదటి పేజీ తరువాయి

పలు గ్రామాలు, బస్తీల్లోని అంతర్గత రహదారులు దెబ్బ తిన్నాయని తక్షణమే పునర్నిర్మాణం చేపట్టి పరిస్థితిని చక్కదిద్దాలని, దిబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంబాలు ఏర్పాటు చేసి విద్యుత్తును పునరుద్ధరించాలని సూచించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రత్యేక డ్రైవులు చేపట్టి ప్రజలు జబ్బులబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అవసరైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్స అందించాలని ఇండ్లు కోల్పోయిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు కృషిచేస్తానని, ప్రభుత్వం ద్వారా పరిహారం చెల్లించేవిధంగా అదేవిధంగా పంటల నష్టంపై సర్వే చేపట్టి నష్ట అంచనాను ప్రభుత్వానికి నివేదించడం ద్వారా బాధితుల్ని పరిహారం అందేవిధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. నిర్వాసితులుగా మారిన కుటుంబాలకు తక్షణమే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

## లారీ బస్సు ఢీ

మొదటి పేజీ తరువాయి



వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ ప్రయాణికులను అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు దీంతో ప్రమాద రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు ప్రమాద సంఘటన స్థలాన్ని వైరా ఏసిపి రహమాన్ ,సిఐ సాగర్ , ఎస్సై పి రామారావు పరిశీలించి కేసు నమోదు చేశారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో మంగీలాల్ జన్మదిన వేడుకలు

**కేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే**



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -** వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. హైదారాబాద్ లోని ఎమ్మెల్యే కోటర్స్‌లో సోమవారం రాందాస్ నాయక్ సమక్షంలో మంగిలాల్ కేక్ కట్ చేసారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మంగిలాల్ కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహరావు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లాకావత్ లచ్చునాయక్, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు ఆర్కె నాయుడు,బీసీ నాయకులు మెంతుల కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## దివ్యాంగున్ని ఆర్థికంగా ఆదుకున్న తోటి దివ్యాంగులు



**ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్)–** అసలే అంగవైకల్యంతో తమ జీవితాలను పోషించుకోలేని దివ్యాంగులు తమ తోటి దివ్యాంగుని బాధలను చూసి సహాయ సహకారాలను అందించడం ఇల్లందు పట్టణంలో జరిగింది. వివరాల్లోకి వెళితే స్థానిక సత్యనారాయణ పురం నివాసుడైన రవీందర్ రెడ్డి అనే వికలాంగుడు తీవ్రమైన రక్తహీనత సమస్యతో 4 రోజుల క్రితం కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్లో అడ్మిట్ అయ్యాడు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం నుండి వచ్చిన ఇతను తల్లిదండ్రులు చనిపోయి ఒంటరిగా బ్రతుకు భారంగా జీవనం గడుపుతున్నాడు. ఈ దయనియా పరిస్థితిని అర్ధం చేస్కోని ఆర్థికంగా కొంత వరకు సహాయం చేయడానికి ఎన్ పీ ఆర్డీ (భారతదేశం) అనే ఇల్లందు దివ్యాంగుల సంస్థ ముందుకొచ్చింది. అయితే ఈ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు తెళ్ళ ప్రవీణ్ కుమార్, చెలిమల్ల రాజేందర్ పిలుపు మేరకు పలువురు దివ్యాంగ సోదర సోదరిమనులు,సన్నిహితులు స్నేహితులు రవీందర్ సమస్యని తమ ఇంటి సమస్యగా భావించి తమకు తోచినంత తల ఒక చేయి వేసి రవీందర్ అనారోగ్యం ఖర్చులకు గాను రూ. 4వేలు ఆర్థిక సహాయం చేశారు. భవిషత్ లో ఎటువంటి సమస్య వచ్చిన రక్తం అవసరం ఐన మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం అని సంస్థ ప్రతినిధులు ప్రవీణ్, రాజేందర్ తెలియచేసారు. ఈ సంగీబావ ఆర్థిక సహాయ కార్యక్రమంలో తనకు సహకరించిన ప్రతివొక్కరికి రవీందర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి (భారతదేశం) ప్రెసిడెంట్ ప్రవీణ్, సెక్రటరీ రాజేందర్ యాక్టీవ్ ఆర్గనైజషన్ శివాజీ పాల్గొన్నారు.

## గృహప్రవేశ మహోత్సవానికి బెండలపాడు రెడీ...!

### ఈ నెల 3న సీఎం రేవంత్ రెడ్డి రాక ఖరారు

### సభా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారే, తుంబూరు దయాకర్ రెడ్డి





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఈ నెల 3వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సభాస్థలిని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లను పరిశీలించిన అనంతరం సభకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా వర్షం పడిన సందర్భంలో ప్రజలు, విచ్చేసే అతిథులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

## టిఎన్టియుసి అనుబంధ కాంట్రాక్ట్ కార్మికుల నూతన కార్యవర్గం నియామకం



**బూర్గంపాడు, సూర్య(మేజర్న్యూస్)–** ఐటిసి పిఎస్పిడి యూనిట్ భద్రాచలంలో గత అనేక సంవత్సరాలుగా టిఎన్టియుసి కార్మిక సంఘానికి అనుబంధంగా పనిచేస్తున్న ఐటీసీ పీఎస్పీడీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఏ/28 నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. అధ్యక్షులుగా ఏ నరేంద్ర, ప్రధాన కార్యదర్శిగా కొల్లు శ్రీనివాస్తో పాటు19 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, గుర్తింపు సంఘ అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి,గుర్తింపు సంఘ కార్యవర్గ సభ్యుల సమక్షంలో యాజమాన్యానికి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మిక సమస్యలపై తాము పోరాడతామని మంచి వేతన ఒప్పందం కొరకు తమ మద్దతు ఉంటుందని వారు పేర్కొన్నారు. గుర్తింపు సంఘ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా మంచి వేతన ఒప్పందాన్ని అందజేసే బాధ్యత తమ పైన ఉందని ఆయన అన్నారు. కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి వేతన ఒప్పందం చేస్తామనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిసి పిఎస్పిడి గుర్తింపు కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### ఈనెల 12న చలో ప్రజా భవన్ కు కదలిరండి

### జేఏసీ నాయకులు మధు,యాకుబ్ షావలి, రామ్ సింగ్, వెంకటేశ్వర్లు, నబి



**ఇల్లందుఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12న చలో ప్రజాభవన్కు కాంట్రాక్టు కార్మికులు తమ వ్యక్తిగత దరఖాస్తులో తరలిరావాలని పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లందు జెకె సివిల్ విభాగంలో ప్రచార వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం, కొత్తపల్లి రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర జేఏసీ నాయకులు బి మధు, షేక్ యాకుబ్ షావలి, భానోతు రాంసింగ్, మల్లెల వెంకటేశ్వర్లు, నబి పాల్గొని మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 12న ప్రజాభవన్ కార్యక్రమంలో సింగరేణిలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జేఏసీ పిలుపునిస్తుంది. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి గోదావరిఖని ఇల్లందు భూపాలపల్లి పర్యటనల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే వేతనాలు పెంచుతామని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 20 నెలలు దాటిన హామీలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు తక్కువ వేతనాలు ఇవ్వడం వలన ఈరోజు సింగరేణిలో లాభాలు వచ్చాయని ఈ లాభాలలో కాంటాక్ట్ కార్మికులకు 20% లాభాల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి అధికారుల చేతుల్లో ఉన్న జాతీయ పండుగ సెలవులు కాంట్రాక్ట్ కార్మికులకు వర్తింప చేయడం లేదని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి అధికారులు సింగరేణిలో గుర్తింపు సంఘం ప్రాతినిధ్య సంఘాలు వెంటనే జోక్యం చేసుకొని ప్రభుత్వం ద్వార ఈ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇచ్చే విధంగా చూడాలని కోరారు. నిత్యవసర వస్తువుల ధరలు అధికంగా పెరిగాయని ఇప్పుడున్న జీతాలతో కార్మికులు కుటుంబాలు పోషించుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. కాంట్రాక్ట్ కార్మికులు తమ హక్కుల కోసం జరిగే ఈ ప్రజా భవన్ కు డిపార్ట్మెంట్ల వారిగా హైదరాబాద్ చలో ప్రజా భవన్కు తరలిరావచ్చి, ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు కోసం కార్మికులు ఒత్తిడి పెంచే విధంగా కార్మికులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

## క్రీడ స్ఫూర్తితో ఎదిగి ఆటల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలి

### మండల విద్యా వనల శాఖ అధికారి ఆనంద్ కుమార్

### మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఎదుగుతూ ఆటల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల ప్రాంగణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల శాఖ అధికారి జ్యోతి ప్రజ్వలం చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూనియర్ కబడ్డీ క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ చెప్పి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 14/ 17 మండల స్థాయి ఆటల పోటీలు రెండు రోజులు ఏర్పాటు చేశామని, ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని, జిల్లా స్థాయిలో రాణించి మండలానికి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ టి బాలరాజు, అన్నపురెడ్డిపల్లి, ఎర్రగుంట, రాజాపురం జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వర్లు, గుత్తెన శంకర్ మహదేవన్, చల్లా భాస్కర్ రావు, కేజీబీవీ స్పెషలాఫీసర్ శారద, స్కూల్ గేమ్స్ మండల సెక్రెటరీ కృష్ణారావు, వ్యాయామ టీచర్లు వెంకటమ్మ, జనపయ్య, జయరాం, శ్రీనివాసరావు, ఉపాధ్యాయిని మండలానికి గుర్తింపు తీసుకురావాలన్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఉచిత మీల్స్ అండ్ వీల్స్

### ప్రారంభించిన మాజీ ఎంపీపీ సుజాత



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం ప్రభుత్వ వైద్యశాల వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహార మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత సోమవారం ప్రారంభించారు. హెల్త్ సెంటర్లో సుమారు 100 మంది రోగులు బంధువులకు బ్రెడ్స్, అరటి పండ్లు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజు ఉదయం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరియు గ్రామాలలో వివిధ ప్రదేశాలలో ఉచిత అల్పాహారం పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామాలలో ఎవరైనా ఇంట్లో శుభకార్యం, పుట్టినరోజు, పెళ్లిరోజు జ్ఞాపకార్థ, వంటి కార్యక్రమాలను పురస్కరించుకొని మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమానికి సహాయం చేయవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మీరహుస్సేన్, మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి సురేష్, అశ్వాపురం కొత్త క్లబ్ ప్రెసిడెంట్ సింగం శ్రీధర్, శివప్రసాద్, ఎడవెల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కేటిఆర్ కొత్తగూడెం నియోజకవర్గం పర్యటనను విజయవంతం చేయండి



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ కొత్తగూడెం నియోజకవర్గం పోర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరావు పిలుపునిచ్చారు. సోమవారం కిలారు నివాసం వద్ద కొత్తగూడెం నియోజకవర్గ పాల్వంచ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అయన , ముఖ్య నాయకులు ప్రసంగిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఈనెల 10,11, తేదీల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచనలు చేయడం జరిగింది. అందులో భాగంగా పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు పాల్గొనేలా చూడాలని ఊరంతా తోరణాలతో అలంకరించి పండగ వాతావరణం తలపించేలా చేయాలని పర్యటనను నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసేలా కార్యాచరణ రూపొందించాలని కోరారు.

# ఉద్దీపకం స్టాల్స్‌ను పరిశీలించిన ఐటిడిఏ పిఓ రాహుల్..




విజయవంతంగా టిఎల్ఎం మేళ అవగాహన కార్యక్రమం..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని పార్కుల గండి బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏటీడీవో చంద్రమోహన్ పరిధిలోని ఏడు పే సెంటర్స్ పాఠశాలలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్దీపకం 2 వర్క్ బుక్ పై ఏర్పాటుచేసిన టిఎల్ఎం మేళ కార్యక్రమం విజయవంతముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి రాహుల్ పాల్గొని 147 మంది ఉపాధ్యాయులు బృందం ఏర్పాటుచేసిన ఉద్దీపకస్టాల్సిన ఏర్పాటు చేసిన ఉద్దీపకం స్టాల్స్ ప్రదర్శనను ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు తెలుగు ఇంగ్లీష్ గణితముల పై ఏర్పాటు చేసిన టిఎల్ఎం మేళాలో ప్రాథమిక దశలో విద్యార్థిని, విద్యార్థులకు ఉద్దీపకంపై పూర్తి అవగాహన కలిగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు తరగతులపై పరిజ్ఞానం అందించుటకు ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ పై అవగాహన కలిగి మెలకువలను నేర్చుకొని విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ దిశలోనే ఏడు పే స్కూల్స్ సంబంధించిన ఉపాధ్యాయులు తక్కువ వ్యయంతో విద్యార్థులకు బోధనలో ఉపయోగపడే విధంగా టిఎల్ఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఏటీడీవో చంద్రమోహన్ పిఓ రాహుల్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి మణెమ్మ, ఏసీఎంఓ, ఎంఈఓ కేసరి లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తొలుత పాఠశాలకు విచ్చేసిన భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ కు ఏటీడీవో చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.

# ప్రభుత్వ వైద్యశాలకు బెడ్లు పరుపులు వితరణ



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** గుండాల ప్రభుత్వ వైద్యశాలకు సిపి విత్తన కంపెనీ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు సౌజన్యంతో 8 బెడ్లు, పరుపులు, సెలూన్ స్టాండ్లు 2, నెబలైజర్లు 2 ప్రభుత్వ వైద్యులు మనీష్ రెడ్డికి ఆ కంపెనీ ప్రతినిధులు ఏవిపి అప్పిచైై, డీఎంబి రాజశేఖర్ ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, మానాల ప్రణీత్ సోమవారం ప్రభుత్వ వైద్యశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎస్సై సైదారావుఫ్, ఏవో వెంకటరమణ, వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల శ్రవణ్, మానాల సతీష్, మానాల ఉపేందర్, తౌడిశెట్టి రాంబాబు శ్రీశైలం, అయిత నాగ మల్లయ్య, పూజిత్ ,గోలి కిరణ్, సిపి కంపెనీ ప్రతినిధులు, గ్రామస్తులు ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు సూర్య మేజర్ న్యూస్) :** ఈ నెల 3వ తేదీన బుధవారం అశ్వరావుపేట నియోజకవర్గ చంద్రుగొండ మండల పరిధిలో బెండల పాడు గ్రామంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని శాసనసభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని, నియోజకవర్గంలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఐఎన్టియుసి, ఎన్ఎస్‌యుఐ, అనుబంధన సంఘాల నాయకులు తో పాటు మహిళా సంఘాలు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులను కోరారు.

# సారపాక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



**బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)–** సిపిఎం ఆధ్వర్యంలో సారపాక గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. డ్రైనేజీలు లేకపోవడం వల్ల మేదే కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొన్ని కోట్ల రూపాయలు సారపాకలో ఖర్చు పెడుతున్నామని ప్రభుత్వం సారపాక పంచాయతీ పరిధిలో డ్రైనేజీల వ్యవస్థ తీవ్రంగా ఉందన్నారు. కురిసిన వర్షాలకు రోడ్లపైనే నీళ్లు ఉండటం,నిలబడటం వల్ల రోడ్డుపైన నడిచే వాళ్లకు ఇబ్బంది కలుగుతుందన్నారు. డ్రైనేజీ వ్యవస్థ చాలా దారుణంగా ఉందని ఆయన అన్నారు. కొన్ని ప్రాంతంలో అధికారుల దృష్టికి పోయే విధంగా సిపిఎం నిరంతరం ప్రజా సమస్యలపై అధ్యయనం చేస్తూ అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా యని ఆయన అన్నారు. సారపాకలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పన పై అధ్యయనం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం దృష్టి కి అధికారులు దృష్టికి తీసుకు వెళ్లిన ప్ర భుత్వం అధికారులు పట్టించు కోలేని పరిస్థితిలో లేకపోవడం వలన ఈఆందోళన పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కనకం వెంకటేశ్వర్లు, హుస్సేన్, బత్తుల గోపాల్ రావు, మర్రి వెంకటరెడ్డి, రాజేష్, రాంబాబు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ భాషకు జానపద పురస్కారం



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)–** ప్రపంచ జానపద దినోత్సవ వేడుకలు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జానపద కళా రంగంలో విశిష్ట సేవలు అందించిన పాల్వంచ గద్దర్ భాషకు జానపద పురస్కారం అందించి ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం గౌరవ సలహాదారులు సారిరిపల్లి కొండల్ రావు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వంగా శ్రీనివాస్ గౌడ్, సుంచు లింగయ్య, రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, రాష్ట్ర కోశాధికారి నారాయణల చేతుల మీదుగా జానపద పురస్కారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జానపద కవులు కళాకారులు పకొమరయ్య, పజానకిరామ్ , ఖాసీం, దండోరా శ్రీను, కొండలరావు, పాగి వెంకన్న, అలవాల నందు, తదితరులు అభినందనలు తెలిపారు.

# కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది

### కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారు

### అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గొంతు నొక్కారు

### కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని, అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గొంతు నొక్కారని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనలతో సోమవారం కొత్తగూడెం ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం సీతాలక్ష్మి మాట్లాడారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పేరుతో గత ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ బురదజల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై అసెంబ్లీలో చర్చకు పిలిచి మాజీ మంత్రి హరీష్ రావు సమాధానాలను పదేపదే అడ్డుకున్నారని తెలిపారు. ఘోష్ కమిషన్ నివేదిక వాస్తవాలకు దూరంగా ఉన్నాయని, అది కాంగ్రెస్ పార్టీ అనుకూలంగా సిద్ధం చేసుకున్న నివేదిక అని మండిపడ్డారు. తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం కోసం తొలి తెలంగాణ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని అన్నారు. తెలంగాణ కరువు ప్రాంతానికి నీరు అందించిన అపర భగీరథుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. అలాంటి అపర భగీరథుడిని అప్రతిష్ట పాలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ శతవిధాల ప్రయత్నం చేస్తుందని చెప్పారు. ప్రాజెక్టుపై కనీస పరిజ్ఞానం లేని మంత్రులు అడ్డదిడ్డమైన ప్రశ్నలు వేస్తూ సభాకాలాన్ని వృధా చేసి సభను తప్పుదోవ పట్టించారని స్పష్టం చేశారు. రూ.87 వేల కోట్ల ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని అనడం వారి అజ్ఞానానికి నిదర్శనమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రసాద్,తొగరు రాజశేఖర్, మునీర్, మాధవి, రామిళ్ల మధు, పూర్ణచందర్ నాయక్, హనుమంతరావు, పోతురాజు రవి, రాజమౌళి, సాంబశివరావు, బి కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, షారుక్, రిజ్వాన్, యాకూబ్ పాషా, రెహమత్, ఆర్ శ్రీనివాస్, షణ్ముఖ సాయి, కాపు నవనీత్, హాసిఫ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

### జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీలక్ష్మి



**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)–** వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీలక్ష్మి హెచ్చరించారు. చంద్రుగొండ మండల కేంద్రంలోని విజయవాడ, జగదల్పూర్, జాతీయ రహదారిపై స్థానిక ఎస్సై శివరామకృష్ణ తో కలిసి ఆమె వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలకు గురై ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అలాగే వారి వల్ల ఇతర వ్యక్తులు కూడా ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. కావున వాహనదారులు ఎవరు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. అలాగే రాత్రి సమయంలో మాదకద్రవ్యాలు గంజాయి, వంటివి రవాణా చేస్తు ఎంతోమంది పోలీసులకు పట్టుబట్టడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రాత్రి సమయంలో వాహన తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షానికి నిలిచిన రాకపోకలు

### రోడ్డుపైకి భారీగా చేరిన నీరు

### బ్రిడ్జి నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని గ్రామస్తులు డిమాండ్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని పోకల గూడెం గ్రామ శివారులో ఉన్న వాగు భారీ వర్షానికి నీరు రోడ్డుపై నుంచి ప్రవహించింది దీంతో పోకల గూడెం నుంచి ఐదు గిరిజన గ్రామాలు అయిన బాల్య తండా వెంకటియ్య తండా సామ్య తండా వంక నెంబర్ కరిసలపాడు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. దీంతో ఆయా గ్రామాలకు చెందిన రైతులు వాగు దాటేందుకు ఇబ్బంది పడ్డారు వాగు దాటకుండా అధికారులు వాగు అవతల ఇవతల గ్రామపంచాయతీ ట్రాక్టర్లను అడ్డుగా పెట్టి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోకల గూడెం గ్రామ శివరా బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ఏ కార్యమైనా సామాజిక సేవతో జరుపుకోవాలి

-వైరా ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్
- నీ తోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో..గొల్లపూడి వృద్ధాశ్రమంలో..ఘనంగా నందిగామ స్వేచ్ఛామృత జన్మదిన వేడుక
- వృద్ధులకు, చిన్నారులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ



వైరా సూర్య మేజర్ న్యూస్::- నీ తోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో.. వైరా మండల పరిధిలోని గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రమంలో నీ తోడు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్ కుమార్తె స్వేచ్ఛ అమృత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి వైరా ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై స్వేచ్ఛ అమృతాను ఆశీర్వదించారు.. వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వృద్ధులకు చిన్నారులకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా మిట్టపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇంట్లో జరిగే ఏ కార్యక్రమమైనా సామాజిక సేవతో జరుపుకోవాలని.. సాటివారికి సేవ చేయాలనే మంచి భావాన్ని అందరూ అలవర్చుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో, పాస్టర్ పాల్ నర్సింహా రావు,వృద్ధాశ్రమం ఇంచార్జి తలారి కవిత, నీ తోడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్, వైరా ఆర్యవైశ్య మండల కోశాధికారి సముద్రాల మురళీకృష్ణ, కుటుంబ సభ్యులు నందిగామ యలమంద, అన్నమ్మ, నందిగామ దయామని, నందిగామ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు..

## డీలర్ల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తా...

### - మండల డీలర్ల సంఘం నూతన అధ్యక్షుడిగా 'మోర్ల'



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): మండల డీలర్ల సంఘం నూతన అధ్యక్షుడిగా బోనకల్ గ్రామానికి చెందిన మోర్ల అశోక్ ను మండల రేషన్ డీలర్లు అందరూ కలిసి సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కోశాధికారి గా ఇదే గ్రామానికి చెందిన భూక్య వరలక్ష్మిని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మోర్ల అశోక్ మాట్లాడుతూ డీలర్ల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తానని, డీలర్లందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నూతన అధ్యక్షుడు మోర్ల అశోక్, కోశాధికారి వరలక్ష్మి లకు మండల రేషన్ డీలర్లు శుభాకాంక్షలు తెలిపారు.

## నగేష్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి





కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే.సోమవారం పగడాల నగేష్ ఇంటికి వచ్చి మనోజ్ కుమార్ చిత్రపటానికి పూలు వేసే నివాళులర్పించారు. అనంతరం నగేష్ ని కుటుంబాన్ని ఓదారుస్తూ ధైర్యం ఉండాలని ఆమె కోరారు. పుట్టిన వాడు గిట్టక మారదని ఎప్పుడైనా అందరూ చనిపోయేవారుమని ధైర్యంగా ఉంటూ బీటెక్ పూర్తి చేసిన చిన్న కుమారుడు మహేంద్ర ధోని యొక్క భవిష్యత్తు కోసం చూసుకోవాలని ఆమె అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న జూపిడీ యాకోబ్ నీ చంద్రావతి పరామర్శించారు.మనోజ్ కుమార్ చిత్రపటానికి నివాళి అర్పించిన వారిలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రైతు భరోసా కమిటీ మాజీ చైర్మన్ కిలార్ మాధవరావు, కంది బండ రామారావు,మాజీ ఉప సర్పంచ్ దేరంగుల లక్ష్మయ్య,ఖాదర్ బాబు,బందారు కృష్ణ,వీరభద్రం,పగడాల వీరస్వామి, కటుకూరి కిషోర్,కొమ్ము జయపాల్, పొట్లపల్లి రామకృష్ణ,వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్, బుర్రి కొండయ్య,సవల కృష్ణయ్య, వేణు ఉన్నారు.

## అంకితభావంతో అందించిన సేవలు ప్రశంసనీయం...

-కుటుంబ సభ్యులకు, శుభకార్యాలకు స్వల్పంగా దూరమై డ్యూటీకి ప్రాధాన్యతనిచ్చిన రిటైర్డ్ SI ఇబ్రహీం సేవలు ఆదర్శప్రాయం..
-Rt. SI ఇబ్రహీం దంపతులకు ఆర్.పి.వి. ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి దంపతుల ఘన సత్కారం..



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : శాంతి భద్రతల పరిరక్షణలో అంకితభావంతో ప్రజలకు సేవలు అందించిన మా సోదరుడు విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ సయ్యద్ ఇబ్రహీం సేవలు ఆదర్శప్రాయమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్.పి.వి.) ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు. ఖమ్మం నగరంలోని ఐ.ఎం.ఎ. హాల్లో రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (స్పెషల్ బ్రాంచ్) సయ్యద్ ఇబ్రహీం దంపతులకు వారు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సయ్యద్ సాదిక్ అలి మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణ కోసం కుటుంబ సంతోషాలకు కాస్త దూరమైనప్పటికీ పోలీసు విధులకు అంకితమై.. పోలీసు సేవే పరమావధిగా భావించి పలువురు పోలీసు అధికారులకు తన సోదరుడు ఇబ్రహీం సేవలు ఆదర్శప్రాయంగా నిలిచాయని ఆయన అన్నారు. తమకుటుంబంలో పోలీసు అధికారులూ ఉన్నారని, అందుకు తమకు ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు.. విధి నిర్వహణలో తమ సోదరుడు ఇబ్రహీంకు తన కుటుంబ సభ్యుల సహకారంతోనే తను సబ్ ఇన్స్పెక్టర్ కేటగిరి వరకు వెళ్లగలిగారని, తమ శేష జీవితాన్ని ఆనందోత్సాహాలతో తమ కుటుంబంతో గడిపేందుకు సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సయ్యద్ ఇబ్రహీం ఉద్యోగ విరమణ సత్కార మహోత్సవంలో ఆయన కుటుంబ సభ్యులు, సయ్యద్ ఇబ్రహీం సోదరులు సయ్యద్ బిక్కన్ సాహెబ్ (పెద్దన్నయ్య), జానీ మియా, తమ్ముడు బిక్కన్, కుమారులు శంషుద్దీన్, రహీముద్దీన్, డాక్టర్ మొహీద్ పాషా, ఆసిఫ్ అలీ సాజిద్, పలు విభాగాల ఉద్యోగులు, పోలీసు ఉన్నతాధికారులు, ఇతర విభాగ ఉద్యోగులు, అధికారులు.పారిశ్రామికవేత్తలు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రధాన కూడలిలో ప్రయాణం ప్రమాదకరం

-వర్షా ప్రభావంతో ట్రాన్స్ఫార్మర్ తాకితే పెను ప్రమాదమే తెలిసిన తప్పనిసరి ప్రయాణం
-ప్రయాణికుల ఇబ్బంది గమనించి బస్ సెల్టర్ ల నిర్మాణం చేయాలని డిమాండ్ : టీడీపీ నేత వాసిరెడ్డి భాస్కరరావు...



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్సెప్టెంబర్ 1 ఖమ్మం: తెలుగు దేశంపార్టీ టిఎన్ టియుసి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు నగరానికి వచ్చి పోయే ప్రయాణికులను ఇబ్బందులను ఉద్దేశించే మాట్లాడుతూ..నగర ప్రధాన కూడలి ఇల్లందు క్రాస్ రోడ్డు, ఐటీ హబ్ (బస్ స్టాప్) ఇక్కడికి రోజుకు వేలల్లో ప్రయాణికులు వస్తూ పోతుంటారు ఖమ్మం నుండి వైరా, కొత్తగూడెం, భద్రాచలం, సత్తుపల్లి పట్టణాలకు వెళ్లు ప్రయాణికుల నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం ఇది కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ నుండి వచ్చే బస్సులకు ప్రధాన కూడలి కాబట్టి బస్టాండ్ ల వద్ద కన్నా ఇక్కడే వేచి చూస్తుంటారు.డ్రైనేజీ పనుల కారణంగా బస్ స్టాప్ షెడ్ లను క్రాస్ రోడ్డు నుంచి కోర్టు వరకు తొలగించారు కానీ డ్రైనేజీ కాలువల నిర్మాణ జాప్యంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరని అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు డ్రైనేజీ కాలువల పనుల కోసం దాదాపు మూడు నెలలు కావస్తున్న పూర్తికాపవడం ఏంటని దుయ్యబట్టారు, బస్ స్టాప్ సేడ్ ల నిర్మాణం చేపట్టక పోవడంతో ఎండకి వానకి నిలువ నీడ లేకుండా నానా పాట్లు పడుతున్నారని అన్నారు. వర్షం వస్తే దగ్గరలో తల దాచుకోవడానికి ఎటువంటి షాపులు కూడా లేవని అధికారులు ఆలోచింపజేయాలని అన్నారు, అంతే కాక ట్రాన్స్ఫార్మర్ ఉండటంతో దాని ప్రక్కనే నిలబడి ఎదురు చూస్తూ జల్లు పడితే భయం భయంగా నిలిచావలిసి వస్తుందని అన్నారు.ఇన్ని రకాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ పనులు నత్త నడకన సాగుతుండడం బాధాకరమని తక్షణమే మంత్రులు చొరవ తీసుకోవాలని కోరారు ఇప్పటికైన సంబంధిత అధికారులు త్వరితగా పనులను చక్కబెట్టి బస్సు సెల్టార్ లను నిర్మించి ప్రజల ఇక్కట్లను తీర్చాలని తెలుగుదేశంపార్టీ తరపున డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న వాసిరెడ్డి భాస్కరరావు

## బాధిత రైతులను ఆదుకోవాలి



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు సాగు చేసిన వివిధ పంటలు దెబ్బతిన్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహారావు డిమాండ్ చేశారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పారుపల్లి నరసింహారావు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంట పొలాలను వరదలు ముంచెత్తాయని, పంటలు వరద నీటిలో మునిగాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాలను అంచనా వేసి రైతుల ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కార్యదర్శి గుడిద కృష్ణ, ఏలూరి రమేష్, గుడిద నాగేశ్వరావు, వంగాల నరసింహ, వంగాల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘ నిధుల దుర్వినియోగం జరిగిందంటూ...

### - కలెక్టరేట్ వద్ద డ్వాక్రా మహిళల నిరసన



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): డ్వాక్రా సంఘ నిధుల దుర్వినియోగం జరిగిందంటూ, ఈ ఘటనపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆ సంఘ మహిళలు సోమవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి మెమోరాండం అందజేశారు. బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామానికి చెందిన డ్వాక్రా సంఘం మహిళలు తమ సంఘ నిధులలో గోల్ మాల్ జరిగిందని, గత నెల రోజుల క్రితం ఈ దుర్వినియోగంపై అప్పటి ఏపిఎం సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, ఈ క్రమంలో ఆయన అనుకోకుండా బదిలీపై వెళ్లారని, అనంతరం బదిలీపై బోనకల్ వచ్చిన ఏపీఎం కొట్టే వెంకటేశ్వరావు దృష్టికి ఈ అంశాన్ని పలుమార్లు తీసుకెళ్లినా పరిష్కారం చూపక పోగా ఈ ఉదంతంపై ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారని డ్వాక్రా మహిళలు ఆరోపించారు. జరిగిన ఘటనపై కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి మెమోరాండం అందజేశారు.

# పాఠశాల, అంగనవాడి పిల్లలకు ప్లేట్లు పంపిణీ

## -110 మంది పిల్లలకు పంపిణీ చేసిన వివిఎంబి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

వివిఎం బంజర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులకు భోజనం స్టీల్ కంచాలను పంపిణీ చేశారు. గత నెల 11 తారీఖున సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా వి యం బంజర్ గ్రామపంచాయతీ ఖమ్మం రోడ్డులోని యుపిహెచ్ స్కూల్ నందు పిల్లలు మధ్యాహ్న భోజనం ప్లేట్లుకు ఇబ్బందులు పడుతున్నారని ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి గ్రామ కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసు కొచ్చి ప్లేట్లు ఇప్పించవలసినదిగా కోరారు. దానికి కాంగ్రెస్ నాయకులు స్పందించి దాతలు అడుసుమిల్లి ధనలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, ఆచంటి శ్రీనివాసరావు,ఆర్ఎంపీ డాక్టర్ కాంతారావు, వీరబోయిన గురులింగాచారి, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్ ల దాతల సహకారంతో స్కూలు విద్యార్థులతో పాటు వి.ఎం. బంజర్ 7, 8 అంగన్వాడి సెంటర్ నందు పిల్లలకు 110 ప్లేట్లను పంపిణీ చేశారు. అడిగిన వెంటనే విద్యార్థులకు అవసరమైన భోజనం కంచాలను అందించిన వారికి హెచ్ఎం పద్మావతి, విద్యార్థిని విద్యా ర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకతోటి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమా ర్, భూక్య పుల్లయ్య,వంగా నిరంజన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోగినేని రమేష్, ఆచంటి శ్రీనివాసరావు, భూక్య ప్రసాద్, వంగ వెంకటేశ్వరరావు, బాజీ నాయక్, వినాయక ప్రసాద్, మిద్దె వెంకటేశ్వరరావు, వానిపతిరావు, జిజ్జరుపు పుల్లయ్య, స్కూల్ టీచర్లు చిన్న రాము, పుల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ ఎంప్లాయ్ దంపతులు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

శ్రీ వరసిద్ధి వినాయకుడి నవరాత్రులు మహోత్సవ సందర్భంగా మామిళ్ల గూడెం రోడ్ నెంబర్ 5 రామప్ప ఇంటిదగ్గర వేంచేసి ఉన్న ద్వితీయ సంవత్సర వినాయకుడి నవరాత్రుల సందర్భంగాలిలి శ్రీ సిరి సిద్ధి వినాయక ఉత్సవ కమిటీలి మండపంలో సోమ వారం నాడు ఆర్టీసీ ఎంప్లాయ్ అయిన మిట్టపల్లి వెంకటేశ్వరరావు, భార్య అన్నపూర్ణ, కుమార్తె అక్షయ కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ వరసిద్ధి వినాయకుని పూజ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఉప్పు రామప్ప, విగ్రహ దాత సాయిరాం తో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బిజెపి నిరసన

## -రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనానికి యత్నం
## - అడ్డుకున్న వివిఎం బంజర్ పోలీసులు.





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండల బిజెపి నాయకులు తలపెట్టిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనాన్ని వియ్యం బంజర్ పోలీసులు భగ్నం చేశారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తల్లి పై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసనగా సోమవారం పెనుబల్లి మండల కేంద్రంలో వి.యం బంజర రింగ్ సెంటర్ నందు బీజేపీ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం తలపెట్టారు. వియ్యం బంజర పోలీసులు దిష్టిబొమ్మను దహన కార్యక్ర మాన్ని అడ్డుకోవడంతో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ కి వ్యతిరేక నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధు సూదన్, మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు, ఉపాధ్యక్షులు కొనకాల వెంకట స్వామి, నాగుబండి వెంకటేశ్వరావు, కార్యదర్శులు కోటా సుధాకర్, వి.సత్యనారాయణ రెడ్డి, బిసి మోర్చా మండల అధ్యక్షులు చెక్కిలాల మంగేశ్వరరావు, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ కాటిని శివకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

## -సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సెప్టెంబర్ 1వ తేది పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పి.ఎఫ్.ఆర్.డి.ఏ చట్టాన్ని రద్దు రద్దు చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వి ఎం బంజర అధ్యాపక బృందం నిరసన చేపట్టారు. పి ఎఫ్ ఆర్ డి ఏ చట్టం రద్దు చేసి నూతన పెన్షన్ విధానాన్ని, యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ విధానాలను రద్దుపరిచి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలని మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని నిరసన కార్యక్రమం చేపట్టారని టి జి ఈ జె ఎ సి పెనుబల్లి మండల కమిటీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి....

## -వాగ్దానాలు విస్మరించిన కాంగ్రెస్....
## -పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్ అన్నారు.సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో సర్వే నిర్వహించగా అ సర్వేలో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించారన్న విషయం నిర్ధారణ అయిందన్నారు.అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించడాన్ని నిరసిస్తూ మండలంలోని జలగం నగర్ వద్ద గల మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బండి రమేష్ మాట్లాడుతూ....ఖమ్మం రూరల్ మండలంలో శివారు గ్రామాలు కలుపుకొని 65 గ్రామాలు ఉన్నాయని,ఈ గ్రామాల్లో వేలమంది నిరుపేదలు నివసిస్తున్నారని,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ సభ్యులకు,భూములు,ఇళ్ళు ఉన్నవారికే మరల ఇళ్ళు కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని,ఉచిత బస్సు శ్రీ అనే ఒక గ్యారెంటీతో మాత్రమే కాంగ్రెస్ 20 నెలల పాలన నెట్టుకొచ్చిందని,ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి,ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలన్నారు.57 ఏళ్ళు నిండిన వృద్ధులకు ఆసరా పెన్షన్లు,రైతు బంధు,రుణమాఫీ తక్షణమే అమలుచేయాలన్నారు.ప్రతి మహిళకు నెలకు 2500,భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.యూరియా లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, రైతులకు సరిపడా ఏరియాను తక్షణమే కేంద్రంతో పోట్లాడైనా సాధించా లన్నారు.ఖమ్మం రూరల్ మండలంలో అనేక సమస్యలు తాండవి స్తున్నాయని ఎన్నిసార్లు అధికారులకు,ప్రభుత్వానికి మొరపె ట్టుకున్న పరిష్కారం కావడం లేదని విమర్శించారు.సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలో ,పోరాటాలు నిర్వహిస్తామని,ప్రభుత్వ కార్యాలయాలు, ఎమ్మెల్యేలు మంత్రుల ఇళ్ళు ముట్టడిస్తామని హెచ్చరించారు.పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవికి అందజేశారు.ఈ ధర్నాలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్,నాయకులు పొన్నెకంటి సంగయ్య, పి.మోహన్ రావు,వల్లమూడి నాగేశ్వరరావు,తోట పెద్ద వెంకటరెడ్డి, పెండ్యాల సుమతి,భూక్య నాగేశ్వరరావు,ఏటుకూరి ప్రసాదరావు,పాపిట్ల సత్యనారాయణ, ధనియా కుల రామయ్య, రాజశేఖర్,వట్టి కోట నరేష్,ప్రతాపనేని వెంకటేశ్వర్లు ,చావా నాగేశ్వరరావు,కొండం కరుణాకర్,ఏపూరి వరకుమార్,శ్రీను,దొడ్డ వెంకటప్పయ్య,ఆర్వపల్లి శ్రీను,తోట నరేష్ రెడ్డి,పేరాల వీరబాబు, మునగాల లాల్ బాబు,గాయత్రి ,రాంబాబు, నాగయ్య, ఉపేందర్ ,శ్రీనివాసరావు,వెంకటయ్య, రామయ్య, యాదగిరి, రామకృష్ణ,నాగరాజు, ఆంటోనీ,బాలరాజు,లక్ష్మయ్య, సురేష్ ,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విభిన్నవర్గాల మధ్య ఐక్యతకు గణేష్ ఉత్సవాలు దోహదం

## -అన్నదానం మహోన్నతమైన సత్కార్యం
## -మల్లవరం బాల గణేష్ ఉత్సవ కమిటీ



**మధిర :సూర్య మేజర్ న్యూస్ :**

స్నేహభావం, సమాజసేవ కలగలిపిన ఉత్సవాల ద్వారా ప్రజల మధ్య ఐకమత్యం పెరుగుతుందని మల్లవరం బాల గణేష్ కమిటీ సభ్యులు అన్నారు. మండల పరిధి మల్లవరం గ్రామంలోని బాల గణేష్ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన, అన్నప్రసాద కార్యక్రమాన్ని సోమవారం కమిటీ సభ్యులు ప్రారంభించి ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా బాల గణేష్ కమిటీ సభ్యులు హరి గోపాల్, భువనేష్,తేజ,కృష్ణ చైతన్య, సాయి,శ్రీనాథ్,కిషోర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తాయని, సమాజంలో బలహీన వర్గాల ప్రజలకు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చాలా అవసరమని, అన్నదానం అనేది అత్యున్నతమైన దానం, ఇది కేవలం భక్తి కార్యక్రమమే కాకుండా పేదవర్గాల తోడ్పాటు అందించే సత్కార్యం అని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణ నిధుల క్రింద చేపట్టిన పనులు వివరాల సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి.....

**– సీఎం రేవంత్ రెడ్డి, –డిజాస్టర్ ఫండ్ యూసిలు సమర్పించాలి,**
**–భారీ వర్షాలు, వరద నష్టం, సహాయంపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం, విపత్తు నిర్వహణ నిధుల క్రింద చేపట్టిన పనులు వివరాలతో కూడిన సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీ వర్షాలు, వరద నష్టం, సహాయంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దనసరి అనసూయ (సీతక్క), కోమటి రెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకట స్వామి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు లతో కలిసి, హైదరాబాద్ నుండి సోమవారం అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు, పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల యూసీలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో 720 కోట్ల విలువ గల 1009 కిలో మీటర్ల ఆర్ అండ్ బి రోడ్లు, 11 కోట్ల విలువ గల జాతీయ రహదారులు, 374 కోట్ల విలువ గల పంచాయతీరాజ్ రోడ్లు, 32 కోట్ల 73 లక్షల విలువ గల విద్యుత్ శాఖ పరికరాలు దెబ్బతిన్నాయని అన్నారు. భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం





జరగకుండా చర్యలు తీసుకోవాలని, చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని సిఎం ఆదేశించారు.లిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు మాట్లాడుతూ ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలో 4124 కోట్ల రూపాయల వరకు నష్టం సంభవించిందని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఎస్ఈ ఇరిగేషన్ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, సిపిఓ శ్రీనివాస్, ఎన్డీఆర్ఎఫ్,, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**–ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు జిల్లా అధికారులను ఆదేశి ంచారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. కావ్య తనకు కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో 7వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ, లింగం బంజర గ్రామస్థులు గ్రామంలో గతం నుంచి ఉన్న రోడ్డును ట్రాక్టర్ ద్వారా దున్ని చెడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును తిరిగి ప్రజా ప్రయోజనార్థం నిర్మించి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం పార్శీబంధంకు చెందిన షేక్ ఆసియా తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం





అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ పుట్టకోట చెరువు 50 ఎకరాల పాటు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటూ చెరువు సుందరీకరణ, ఆధునీకరణ పనులు చేపట్టాలని దరఖాస్తు చేయగా కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్ లో పోలీస్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకు న్న అన్నదాన కార్యక్రమాన్ని పోలీస్ కమి షనర్ సునీల్ దత్ప్రారంభించారు. ముందుగా పోలీస్ కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న గణేష్ మండపంలోని స్వామి వారని దర్శించిన పోలీస్ అధికారులు పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ పోలీసు సిబ్బందికి, పోలీస్ కుటుంబాలకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో అడిషనల్ARఅడిషనల్ డీసీపీ కుమార స్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఎస్బి ఏసీపీ మహేష్, AR ఏసిపీ సుశీల్ సింగ్, సిఐ లు రాజిరెడ్డి, కరుణాకర్, రామకృష్ణ, RI లు కామరాజు, శ్రీశైలం, సాంబశివరావు, సురేష్ పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులుగా అదనపు బాధ్యతలు స్వీకరించిన బి.సి వెల్ఫేర్ డి.డి.జి.జ్యోతి



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మ ం జిల్లా డిప్యూటీ డైరె క్టర్ గా పదవి విరమణ చేసిన కస్తాల సత్యనారాయణ స్థానంలో ఉప సంచాలకులు గా బి సి వెల్ఫేర్ డి డి. జి.జ్యోతి పూర్తి అదనపు బాధ్య తలు స్వీకరించారు.ఈ కార్యక్ర మంలో కార్యాలయ సూపరింటెండెంట్ లు ఎక్కిరాల శ్రీనివాస్, ఎమ్.డి. రహీమొద్దీన్, సముద్రాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ లు వంగా వెంకటేశ్వర్లు, వేముల శంకర్, ఎమ్.డి అస్లాం ఖాన్, జూనియర్ అసిస్టెంట్ లు పి.రాకేష్, ఎమ్.డి. ఫాతిమా ఫర్వీన్, టి.వెంకటేశ్వర్లు, ఎమ్.విజయలక్ష్మి, ఆర్.రమాదేవి, ఏస్. రవి కిరణ్, కల్యాణ్, వసంతరావు, సీతారాములు, సునీత జిల్లా బిసి అభివృద్ధి అధికారి కార్యాలయపు అడ్మినిస్ట్రేటివ్ అధికారి చంద్ర శేఖర్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్‌లో చేరికల జోరు

**– రాయిగూడెం గ్రామానికి చెందిన మరో 40 బీఆర్ఎస్ కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా**
**– మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక**



**పాలేరు ఆర్సి/ సూర్య నేలకొండపల్లి మేజర్ న్యూస్ :**
పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలగం రోజురోజుకూ విస్తరిస్తోంది. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వరుసగా జరుగుతున్న చేరికలు కాంగ్రెస్‌కు కొత్త ఊపునిస్తున్నాయి.మూడు రోజుల క్రితం నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామానికి చెందిన 60 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ కండువా కప్పుకోగా, తాజాగా సోమవారం అదే గ్రామానికి చెందిన మరో 40 బీఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి.ఈ చేరికలు స్థానిక నాయకుడు నంబూరి రామారావు ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో జరిగాయి.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వల్ల ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవింద రావు, కొర్లకుంట నాగేశ్వరరావు, బోయిన బ్రహ్మం, బైరు లక్ష్మీనారాయణ, సూరేపల్లి ప్రేమ్ కుమార్, సూరేపల్లి ప్రభాకర్, బోయిన సారధి, తీగ రామయ్య, లక్క తిరుపయ్య, నంబూరి నరేందర్, కోసూరి సత్యనారాయణ, కోసూరి రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



# నిర్విరామ ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు....



**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**-ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన పదవీ విరమణ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నిర్విరామ ప్రజలకు ప్రభుత్వ పరంగా సేవలు అందించిన ఉద్యోగులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగస్టు నెలలో పదవి విరమణ పొందిన 10 మంది ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్య నారాయణ, ఇంటర్మీడియట్ విద్యాశాఖకు చెందిన ముదిగొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, శాంతి నగర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ చాంద్ పాషా, హార్టికల్చర్ శాఖకు చెందిన ఆఫీస్ సబార్డినేట్ వెంకటేశ్వరరావు, గిరిజన శాఖకు చెందిన హెడ్మాస్టర్ కొర్ర శివ, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన డిప్యూటీ డెమో సాంబశివరెడ్డి, లంక సాగర్ పి.హెచ్.సి. సి.హెచ్.ఓ. పూలమ్మ, వైరా పి.హెచ్.సి. ఎంపిహెచ్ఎస్ పి. రాజ్యలక్ష్మి, కూసుమంచి తహసిల్దార్ కార్యాలయ సబార్డినేట్ నరసింహం, ట్రెజరీ విభాగం నేలకొండపల్లి ఎస్టిఓ అబ్దుల్ హాఫీజ్ లు పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డి.ఎస్.సి.డి.ఓ, జిల్లా అధికారులు చాలా చురుగ్గా పని చేశారని, జిల్లా పాలన సాఫీగా కొనసాగడంలో ఉత్సాహంగా, కీలకంగా పని చేశారని అదనపు కలెక్టర్ కొనియాడారు. పదవి విరమణ తర్వాత కూడా అంతే ఉత్సాహంగా ప్రభుత్వ విద్యా సంస్థలను పరిశీలించి మెరుగ్గా సేవలు అందించేందుకు సలహాలు, సూచనలు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.



ఇంటర్మీడియట్ విద్యా శాఖ ప్రిన్సిపాల్ శ్రీనివాస అనేక మంది విద్యార్థులను జీవితంలో తీర్చిదిద్దారని అన్నారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఇంగ్లీష్ టీచర్ చాలా ప్రభావం చూపించిందని అన్నారు. రాబోయే యువతకు విలువలు ఉండాలంటే ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ చాలా కీలకమని అన్నారు. పదవి విరమణ తర్వాత కూడా సేవలు అందించాలని, విద్యార్థుల జీవితాలను మంచి మార్గం వైపు నడపాలని అదనపు కలెక్టర్ అన్నారు.పదవి విరమణ పొందిన డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ వార్డెన్ గ్రేడ్ 2 గా ప్రభుత్వ రంగంలో కెరియర్ ప్రారంభించానని అన్నారు. కరోనా సమయంలో విధులు నిర్వహణ చాలా సంతృప్తి ఇచ్చిందని, కార్యాలయ విధులకు సకాలంలో హాజరు కావడం, తన పని తాను సిన్సియర్ గా చేశానని అన్నారు. ఎన్నికల విధుల సమయంలో ఎంత ఒత్తిడి ఉన్నా మా శాఖ సిబ్బంది సహకారంతో తనకు కేటాయించిన విధులను కట్టుదిట్టంగా పూర్తి చేశానని అన్నారు. నేలకొండపల్లిలో మంజూరు చేసిన భవనాలు ఎస్సి సంక్షేమ శాఖ తరపున విజయవంతంగా మేయింటెన్ చేస్తున్నామని అన్నారు. పదవి విరమణ పొందిన వివిధ శాఖల ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.





## డెంగ్యూతో బాలిక మృతి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-**
డెంగ్యూ తో బాలిక మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన మీసేవ నిర్వాహకులు ఇర్పా కిషోర్- శాలిని దంపతుల రెండవ కుమార్తె ప్రవల్లిక (16) హైదరాబాదులో డిప్లమో రెండవ సంవత్సరం చదువుతుంది. వారం రోజుల క్రితం జ్వరం వస్తుందని గుండాలకు తీసుకొని వచ్చారు. జ్వరం తగ్గకపోవడంతో ఇల్లందు వెల్లి రక్త నిర్ధారణ పరీక్షలు చేయించగా డెంగ్యూ గా నిర్ధారణ అయింది. ఇల్లందులో చికిత్స చేయించిన ఫలితం లేకపోవడంతో మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఖమ్మం పట్టణంలోని మమత వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్న తరుణంలో పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందింది. ప్రవల్లిక చదువుతోపాటు భరత నాట్య ప్రదర్శనలో తర్ఫీదు పొంది, అందరి మన్నలను పొందుతూ చదువులో ముందుండేదని భవిష్యత్తులో చదువుతోపాటు భరతనాట్య ప్రదర్శనలో అత్యుత్తమ శిఖరాలను అధిరోహిస్తుందని కలలు కన్న ఆ కన్న తల్లిదండ్రుల కలలు అడియాశలుగానే మిగిలాయని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తపరుస్తూ బోరున విలపించారు. ఆమె మృతితో మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దు...



**-గ్రామస్తులు ఆందోళన...**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
గ్రామంలో ఓ ప్రైవేట్ సెల్ టవర్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో టవర్ ఏర్పాటు చేయొద్దని రాజపురం గ్రామస్తులు కోరారు. మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటుకు పనులు చేస్తుంటే సోమవారం గ్రామస్తులు పని జరిగే ప్రదేశంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం మధ్యలో ప్రజలు నివాసం ఉండే చోట సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దని, సెల్ టవర్ ఏర్పాటు చేయడం వల్ల అధికంగా రేడియేషన్ ఉంటుందని, దాని ప్రభావంతో పక్షులు , వృద్ధులు, చిన్న పిల్లలకు హాని జరిగే అవకాశం ఉందని, దయచేసి గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు చేయొద్దని, గ్రామ శివారులో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాకుల రాము, దావా రామయ్య, కోటయ్య, అశోక్, పిల్లి కృష్ణ, ముద్దుమూరి సోమయ్య, చీపు రమేష్, ముద్దమూరు కృష్ణయ్య, సైదులు, తదితరులు ఉన్నారు.

## భవిష్యత్ శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలి

**-ఇస్రో శాస్త్రవేత్త జక్కుల సాయికుమార్...**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
విద్యార్థి దశనుండే శాస్త్ర సాంకేతిక రంగం, అంతరిక్ష ప్రయోగాలపై మక్కువ పెంచుకొని భవిష్యత్ శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ- శ్రీహరికోట సీనియర్ శాస్త్రవేత్త జక్కుల సాయికుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ తో కలిసి సందర్శించి, పాఠశాలలో సైన్స్ లాబరేటరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన దృక్పథాన్ని అలవర్చుకొని శాస్త్రవేత్తలుగా అవ్వాలన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన ప్రయోగశాలను విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలన్నారు. గత సంవత్సరం అక్టోబర్లో పాఠశాల విద్యార్థులు ఇస్రో సందర్శన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయనను ఎంఈఓ, పాఠశాల సిబ్బంది సెలవా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్, సైన్స్ ఉపాధ్యాయులు వసంత, ప్రమీల రాణి, ఉపాధ్యాయులు ప్రసాద్, సునంద రెడ్డి, సుశీల, రాజ్యలక్ష్మి, బాబురావు, వెంకటేశ్వరరావు, మీరా సాహెబ్, శ్రీనివాసరావు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వినోభానగర్ గ్రామ సమస్యలు పరిష్కరించాలి - సిపిఎం ఆందోళన



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
మండలంలోని వినోబానగర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని, వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతుందని, దింతో ఇళ్ల పరిసరాలు మురికి కూపాల్ల ఉన్నాయని పేర్కొన్నారు. బ్లీచింగ్,శానిటేషన్ వంటి పనులు నిర్వహించడంలేదని తెలిపారు. రాత్రి వెళ్ళల్లో వీధిలైట్లు వెలగడం లేదని, విధుల్లో విష సర్పాలు సంచరిస్తున్నాయని, లైట్ల వెలుతురు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని పలు ఇళ్లకు మిషన్ భగీరథ నీళు రావడంలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారని శ్రీధర్ పేర్కొన్నారు. అనంతరం సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, పార్టీ శాఖ కార్యదర్శి బోడ అభిమిత్ర, పార్టీ సభ్యులు జర్పుల మల్లయ్య, తంబారపు శ్రీను,పేరుమాళ్ళ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్బుల సేవలను విస్తరించడం కోసమే కొత్త క్లబ్బుల ఆవిష్కరణ



**-గ్రామస్థాయిలోనూ సేవలందిస్తాం**

**-ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ**

**వైరా సూర్య ఆర్సీః-**

ఖమ్మం జిల్లాలో సేవలు మరింత విస్తృతం చేయాలని గ్రామస్థా యిలలో లయన్స్ సేవలు అవస రాలు ఉన్నాయని వారందర అవసరాలు తీర్చే విధంగా నూతన క్లబ్బులను ఏర్పాటు చేస్తున్నామని లయన్స్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ అన్నారు కొనిజర్ల కళ్యాణమండపము నందు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వైబుచ్చిరా మారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొనిజర్ల సన్నాహక సమావేశం నందు ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అండగా ఉంటూ వసో_ందని ప్రజల యొక్క అవసరాలకు ఉపయోగపడే హాస్పిటల్స్ నిర్మాణం లోను లయన్స్ ఇంటర్నేషనల్ ఫండ్ కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని అటువంటి అంతర్జాతీయ స్థాయిలో జరిగే సేవలు ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తేవాలని లయన్స్ క్లబ్ వైరా స్థాపించిన వాటి నుండి నేటి వరకు కొన్ని కోట్ల రూపాయల ద్వారా వివిధ సేవా కార్యక్రమాలకు ఖర్చు చేశామని లయన్స్ సేవలు 220 దేశాల్లో కొనసాగుతున్నాయని అన్నారు లయన్ ఇంటర్నేషనల్ సేవా మార్గంలో పయనించి పేదలకు నిరుపే దలకు అండగా ఉండి చేయూతను అందించి ముందుకు వెళుతుందని అన్నారు గాట్ అంబాసిడర్ దారా కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు చేయలేనటువంటి కొన్ని సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు చేస్తున్నారని ప్రతి ఒక్కరు సహకరించాలని వీటితోపాటుగా వివిధ రకాలైనటువంటి సేవ కార్యక్రమాలు పెంపొందించే విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు సూచన మేరకు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కొణతం శ్రీనివాసరావు సెక్రటరీగా నరేష్ కోశాధికారిగా సంపత్ ను ఏకగ్రీవంగా సన్నాహక సమావేశంలో ఎన్నుకున్నారు 23 మంది క్లబ్బు సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొణతం శ్రీనివాసరావు మాట్లాడుతూ నన్ను నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు వైరా లయన్స్ క్లబ్ నిర్వాహకులకు ముఖ్యంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ మరియు లగడపాటి ప్రభాకర్ రావు ఉండ్రు శ్యాంబాబు సూచనల మేరకు వారి స్ఫూర్తితోనే కొణిజర్ల లయన్స్ క్లబ్బును సేవా కార్యక్రమాల్లో ముందు ఉంచుతానని వైరా లయన్స్ క్లబ్ బాటలోనే మా క్లబ్ సభ్యులందరూ ముక్తకంఠంతో సేవా కార్యక్రమాలకు చేయూతనందించి నిరుపేదలను పేదలను ఆదుకుంటామని తెలిపారు అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో వీధి వ్యాపారం చేసుకునే మహిళలకు లయన్స్ క్లబ్ గొడుగులు అన్నవరం కు చెందిన బీద విద్యార్థినికి 10,000 రూపాయల ఆర్థిక సాయం అన్నవరం గ్రామం నుండి తనికెళ్ల ఉన్నత పాఠశాల వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థికి సైకిల్ను అందజేశారు ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో కొనిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ విజన్ కోఆర్డినేటర్ ఉండు శ్యాంబాబు రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు గ్రేట్ విజన్ సెక్రటరీ గంగవరపు కిషన్ రాయి డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ తోటకూర శ్రీకాంత్ డాక్టర్ వాసు అనంతోజు చంద్రశేఖర్ రచ్చ రామకోటయ్య అనంత రాములు రమణ శ్రీరామన అచ్యుత్ పుల్లయ్య చారి అప్పారావు రాయల నాగేశ్వరరావు ప్రసాదు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# గొర్రెల కు వచ్చే జబ్బులకు నివారణ చర్యలు చేపట్టాలి

**- మేకల మల్లి బాబు యాదవ్**

**- పశుసంవర్ధక శాఖ జెడి కు వినతిపత్రం ఇచ్చిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

గొర్రెలకు సీజనల్ గా వచ్చే జబ్బుల పై నివారణ చర్యలు చేపట్టాలని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ పురందర్ ను అఖిల భారత యాదవ మహాసభ నాయకులు గొర్రెల సమస్యలపై జబ్బుల నివారణ చర్యలు చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవాలకు సీజనల్ గా ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే నీలి నాలుక, గొంతువాపు వ్యాధి, చిటుకు వ్యాధి, ఊపిరితిత్తుల నిమ్ము లాంటి అంటు వ్యాధులు ఎక్కువగా వచ్చి గొర్రెలు మరణించే పరిస్థితి ఉందని. దీనివలన గొర్రెల పెంపకం దారులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని వీటిపై తక్షణమే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని, పెంపకం దారులు అమాయకత్వంతో తెలిసి తెలియక మందుల షాపులు వాళ్లు అధిక ధరలకు ఇచ్చిన మందుల్ని కొనుక్కొని తీవ్రంగా నష్టపోతున్నారని అదేవిధంగా గొర్రెల పెంపకం దారులకు జబ్బులపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, నట్టల నివారణ మందులు వెంటనే పోయాలని, తదితర సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగిందని నాయకులు తెలిపారు. జెడి పురంధర్ ఈ సమస్యలపై స్పందించి వారం రోజులలో డి వార్మింగ్ చేస్తామని, అదేవిధంగా ప్రస్తుతం వ్యాధి నిరోధక వ్యాక్సిన్ను కార్యక్రమం నడుస్తుందని, అవగాహన సదస్సులు కూడా ఏర్పా టు చేస్తామని తెలిపినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మొరి మేకల కోటయ్య తోడేటి లింగ రాజు వాకధాని కోటేశ్వరరావు, వాకధాని వలరాజు బండారు ప్రభాకర్, కన్నెబోయిన రవి పల్లెబోయిన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోత్ ప్రసాద్ ఆధ్వర్యంలో మహా - అన్నదానం లో పాల్గొన్నారు

**ఏదులాపురం మున్సిపాలిటీ**

**సూర్య మేజర్ న్యూస్:**





ఓం శ్రీ బాలగణేష్ ఉత్సవ భజ రంగబ వార్షికోత్సవము నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 5వ డివిజన్ ఫ్యూచర్ కార్పొరే ంటర్ బానోతు ప్రసాద్ పాల్గొని అనం తరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు . సుమా రుగా 800 మంది భక్తులు పాల్గొని అన్న దానం కార్యక్రమాన్ని విజయవ ంతం చేశారు . అలాగే ఆ డివిజన్లో 9 గణేష్ మండపాలకు ఒక్కొక్క మండపానికి 5000 రూపాయలు తమ సొంత నిధులతో ఉచితంగా సుమారు మొత్తం యావరేజ్ గా తొమ్మిది మండపాలకి పంపిణీ చేశారు . దశ అవతారం రూపంలో పది అడుగుల మట్టి గణపతి విగ్రహం భక్తులను ఆకర్షితులు చేసింది . ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి, బానోత్ కిషోర్, బానోత్ హరి నాయక్, అజ్మీర్ అశోక్ ,మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# స్థానిక సమస్యలు పరిష్కరించాలంటూ సిపిఎం పార్టీ ఆందోళన

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



మండలంలోని 27 గ్రామపంచాయతీ తో పాటు యాక్టివేషన్ గ్రామాలలో అనేక సమ స్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాల ంటూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వ ర్యంలో ఆందోళన చేపట్టారు. మండల పరిధి లోని తనికెళ్ళ గ్రామంలో ఉన్న సమస్యలపై గత ఐదు రోజుల నుండి సర్వే నిర్వహించారు. అనంతరం సోమవారం తనికెళ్ల పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పార్టీ గ్రామ కార్యదర్శి వ్యాసా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు తాడేపల్లి కృష్ణ మెరుగు రమణ హాజరై ప్రజా సమస్యలపై వివరిస్తూ పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందించారు. డ్రైనేజీలు సక్రమంగా లేక వాటర్ ఎక్కడెక్కడ నిలిచిపోతున్నాయని, రోగాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దోమల మందు పిచికారి చేయాలని కోరారు. చెత్త పేరుకుపోకుండా వెంటనే ట్రాక్టర్లు తిప్పుతూ తడి పొడి చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. ఈ సందర్భంగా స్పందించిన గ్రామ కార్యదర్శి వెంటనే పనులు చేపిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ ఆందోళన కార్యక్రమంలో చల్ల నారాయణ వ్యాస రామారావు పెదమల్ల అడ్మిని తిలకం తాళ్లపల్లి విజయ అన్నారు వెంకటేశ్వర్లు ఉప్పాల సీతారామమ్మ మాదిరి వెంకటరమణ దుప్పతి నాగలక్ష్మి ఎరిసాని సుధా స్వాతి లేదు బోయిన ధనమ్మ భూలక్ష్మి సైదాబీ పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భబిచంద్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**



రఘునాధపాలెం మండలం, లచ్చిరాంతండా మాజీ సర్పంచ్ భబిచంద్ మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. భబిచంద్ మృతి వారి కుటుంబానికి, బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేసిన భబిచంద్ సేవలు మరువలేనివని అన్నారు. ప్రజలతో కలిసిమెలిసి పనిచేసిన నాయకుడిగా ఆయన గుర్తుండిపోతారని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండేవారని అన్నారు. భబిచంద్ మరణం బాధాకరమని వారి కుటుంబానికి నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం కలిగించాలని ప్రార్థించారు.

# చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ ప్రకాష్ నగర్ లో శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ సహకారంతో బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో సోమవారం అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు,డివిజన్ కార్పొరేటర్ గజ్జెల లక్ష్మీ వెంకన్న,పత్తికొండ శ్రీను హాజరయ్యి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. వితరణ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు సిహెచ్.ప్రవళిక,ప్రమీల,అఖిల,సిహెచ్.పెద్దులు, ధర్మేందర్,భద్రం, శ్రీను,సిహెచ్.సాయి తదితరులు పాల్గొన్నారు.

# డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా చింతల రమేష్,కార్యదర్శిగా బొడ్డు.మధు లు ఎన్నిక

- 33 మందితో నూతన జిల్లా కమిటీ,13 మందితో ఆఫీస్ బ్యారర్ల ఏకగ్రీవంగా ఎన్నిక

- డి..వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ వెల్లడి

-మంచికంటి భవన్ లో ఉత్సహపూరితంగా జరిగిన డి.వై.ఎఫ్.ఐ జిల్లా 21వ మహాసభ.యువత, ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు., - జిల్లాలో బలమైన యువజనోద్యమం నిర్మించి, యువత సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం, -నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చింతల.రమేష్,బొడ్డు.మధు తెలిపారు, -మహాసభల జయప్రదానికై సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**ఖమ్మం(సూర్య మేజర్ న్యూస్):**

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డి.వై.ఎఫ్.ఐ)ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా చింతల.రమేష్,కార్యదర్శిగా బొడ్డు.మధు లు,33 మందితో నూతన జిల్లా కమిటీ,13 మందితో ఆఫీస్ బ్యారర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ వెల్లడించాడు.స్థానిక యన్.ఎస్.పి క్యాంపు మంచికంటి భవన్ లో డి.వై.ఎఫ్.ఐ జిల్లా 21వ మహాసభ ఉత్సహపూరితంగా జరిగిందని,మహాసభలో యువత,ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు చేశామని జిల్లాలో బలమైన యువజనోద్యమం నిర్మించి,యువత సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం అన్ని నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చింతల. రమేష్,బొడ్డు.మధు లు తెలిపారు.మహాసభలో నూతన జిల్లా ఉపాధ్యక్షులుగా షేక్.నాగుల్ పాషా,రావులపాట ి.నాగరాజు, భుక్య.ప్రసాద్,మెట్టెల.సతీష్, సహాయ కార్యదర్శులుగా వద్రణపు.మధు,కూచిపూడి.నరేష్,ఆదేర్ల.వినయ్,యంగ్ ఉమెన్ కమిటీ ధన లతో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా ఖమ్మం డివిజన్ నుండి శీలం.వీరబాబు,యర్రా.సాయి,యాటా. రాజేష్,షేక్.రెహమాన్, కొంగర.నవీన్,పాలేరు డివిజన్ నుండి రాసాల.నవీన్ ,చిర్ల.చక్రి,గడ్డం .సిద్దు,గుడిపూడి.అరవింద్,ధోనేపల్లి.వినయ్,భుక్య.వనజా,అల్లి.శ్రీను,మధిర డివిజన్ నుండి దివ్వెల.వీరాంజనేయులు,ే ఖక్.సైదులు,నరేష్ ,రాంబాబు, ,వైరా డివిజన్ నుండి చిన్నబాబు,ధీరజ్,షేక్.అజాద్ లు




ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనీ వారు తెలిపారు. నిరుద్యోగులకు ,యువతి,యువకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఖమ్మం జిల్లాలో స్థానిక పరిశ్రమలు నిర్మించి ఉద్యోగ అవకాశాలను కల్పించాలని తదితర సమస్యలపై పలు తీర్మానాలు చేశామని, సమస్యల పరిష్కారానికి భవిష్యత్ లో బలమైన యువజనోద్యమం నిర్మించి సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతున్నమని నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చింతల. రమేష్,బొడ్డు.మధు లు తెలిపారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోండి దండి సురేష్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



తుఫాన్ వర్షం వల్ల చేతికొచ్చిన పెసర పంట వరద ప్రవాహానికి మునిగిపోయిన వరి పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గండి సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. వర్షం వల్ల దెబ్బ తిన్న పంటలను సిపిఐ పార్టీ బృందంతో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. మండలంలోని తనికెళ్ళ గ్రామంలో నీటి మునిగిపోయిన వరి పొలాలను, దెబ్బతిన్న పెసర పంటను అదేవిధంగా నీరు చిచ్చు పడిన ప్రతి పంటను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తుఫాను వర్షం వల్ల పంట పలాలు మునిగిపోవటమే గాక సరైన సమయానికి యూరియా అందట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంటను అంచనావేసి ప్రతి రైతుకు 30 వేల రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పంటలను పరిశీలించిన వారిలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్ర బాబు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపర్తి రమేష్, నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, ఆ పార్టీ మండల కార్యదర్శి గడల భాస్కరరావు,సహాయ కార్యదర్శి మనీగా కోటీశ్వరరావు (కోటి), గ్రామ కార్యదర్శి వ్యాస వెంకటేశ్వర్లు పెదమల్ల రత్తయ్య కొత్తపెల్లి నరసరావు, వెంకటరెడ్డి, కమటాల భిక్షం ,రాములు తదితరులు ఉన్నారు.

# ఏకమై ఏకతాటిపై నడుద్దాం....

-ఖమ్మం కార్పొరేషన్ లో సారధినగర్, ప్రకాష్ నగర్ పోలీస్ లైన్, హనుమాన్ నగర్, వికలాంగుల కాలనీ ప్రాంతాలలో వడివడిగా ఆర్పివి నూతన కమిటీల నియామకాలు..

-ప్రకాష్ నగర్, హనుమాన్ నాగర్, వికలాంగుల కాలనీ ప్రాంతంలో జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ కు ఘన స్వాగతం..

-నూతన కమిటీ నేతలకు జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఘన సత్కారం..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**

భారతదేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనార్టీల ఐక్యతను బలోపేతం చేస్తూ.. వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ.. ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం మనమంతా ఏకతాటిపై ఒకే మాటగా, ఒకే బాటగా శాంతి మార్గంలో పయనిద్దామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ధ్యేయమని ఆ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.. తొలుత ఖమ్మం నగరంలోని సారధి నగర్ ప్రకాష్ నగర్ పోలీస్ లైన్, వికలాంగుల కాలనీ ప్రాంతాలలో నూతన కమిటీల నియామకాలు ఘనంగా జరిగాయి .ప్రకాష్ నగర్ పోలీస్ లైన్ మస్జిద్ ఏ సిద్ధిఖి ప్రాంతంలో నాయకులు డాక్టర్ నజీరుద్దీన్ , జహీర్ , గులామ్ దస్తగీర్, గౌస్ పాషా, మీరా సాహెబ్, ఖదిరుద్దీన్ ఖాన్, పూల బోకె లతో ఘనంగా స్వాగతం పలికారు.. ముస్లిం మైనార్టీ హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీకు సంస్థ విస్తరణ, సంస్థ కార్యక్రమాలలో తమ వంతు భాగస్వామ్యాన్ని కలుపుకొని హక్కుల సాధన కోసం శ్రమిస్తామని పేర్కొంటూ.. సయ్యద్ సాదిక్ అలికు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ అలీ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలను చైతన్య వంతులుగా చేస్తూ వారిలో. వక్ఫ్ చట్టాల పట్ల అవగాహన కల్పిస్తూ.. తమ హక్కులను సాధించుకునేందుకు శాంతి మార్గంలో సంస్థ కార్యక్రమాలు ఉంటాయని.. ఆ దిశగా తమ కార్యచరణ ఉండబోతుందని పేర్కొన్నారు.. ఖమ్మం నగరంలో ఆయా మసీదుల ప్రాంతాల వద్ద నూతన కమిటీల నియామకాలు జోరుగా సాగుతున్నాయని, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ బలోపేతం కోసం అనేకమంది ముందుకు వచ్చి తమను భాగస్వాములు చేయాలని కోరడం హర్షణీయమని ఆయన అన్నారు.. ముస్లిం మైనార్టీల ఐక్యతను విచ్చిన్నం చేయాలని భావించేవారికి గాంధేయ మార్గంలో తగిన గుణపాఠం చెప్పేందుకే తమ కార్యచరణను సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు..ముస్లిం మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా సంస్థను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని, రాజకీయ పార్టీలకు అతీతంగా సంస్థ కార్యక్రమాలు ఉంటాయన్నారు. నూతన కమిటీల నియామకాలలో భాగంగా విద్యార్థి విభాగం, ఖమ్మం టౌన్ కమిటీ, ఖమ్మం నియోజక వర్గ కమిటీ, మేధావుల విభాగ కమిటీ-01 , -02, -03, దీన్ కమిటీ, పలు విభాగాలతో పాటు సంస్థ కమిటీల విస్తరణ ఉంటుందని ఖమ్మం నగరంలో పాండురంగాపురం 2 వ డివిజన్, 4 వ డివిజన్, గొల్లగూడెం, రాజన్నపేట, మోమినాన్, నిజాంపేట, రహమత్ నగర్ ప్రాంతంలలో కమిటీల ఏర్పాటుతో నాయకులలో ఉత్సాహం ఉరకలు వేస్తుందన్నారు. ఖమ్మం నగరంలోని 60 డివిజన్లలో 60 కి 60 డివిజన్లు తమ సంస్థ నూతన కమిటీలు ఉండబోతున్నాయని ఇప్పటికే మూడు జిల్లాల్లో ఆయా గ్రామాలలో ఖమ్మం జిల్లాతో కలుపుకొని 100 కమిటీల ఏర్పాటు అనంతరం ఖమ్మం కార్పొరేషన్ లో ప్రవేశించడం జరిగిందని తెలిపారు.. ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం, వారి అభ్యున్నతి కోసం సంక్షేమమే ధ్యేయంగా తమ సంస్థ కార్యక్రమాలు గల్లి నుంచి డిల్లీ దాకా శాంతి మార్గంలో సంస్థ కార్యక్రమాల కార్యచరణ సిద్ధమైందని వెల్లడించారు.. ఇప్పటికే ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లా, సూర్యాపేట జిల్లా, నల్గొండ జిల్లాలలో కమిటీల విస్తరణ జరిగిందని తెలుపుటకు సంతోషిస్తున్నామని పేర్కొన్నారు..ప్రకాష్ నగర్ పోలీస్ లైన్ ప్రాంత నూతన కమిటీ నియామకం..అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎండి గౌస్ పాషా, ఎండి మహబూబ్బాషా, గౌరవ సలహాదారులుగా సయ్యద్ అఫ్సర్, మన్సూర్ అలీ, ఉపాధ్యక్షులుగా మీరా సాహెబ్,సహాయ కార్యదర్శిగా ఎస్ కే నూరుద్దీన్, కోశాధికారిగా రెహనా, ఈసీ సభ్యులుగా మన్సూర్ అలీ, సయ్యద్ అప్సర్, సయ్యద్ ఫిరోజ్, ఎస్కే ఆసిఫ్, ఎండి వసీం, ఎండి ఫిరోజ్, ఎండి సల్మాన్, ఎండి షకిల్, ఎండి ఇంతియాజ్, ఎస్ కే జానీ బాబా, సయ్యద్ అబ్బాస్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఖదీరుద్దీన్ లను నియమించారు..

**సారధి నగర్ నూతన కమిటీ నియామకం..**

సారధి నగర్ ప్రాంత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా అబ్దుల్ ఖాదర్,



గౌస్, గౌరవ సలహాదారులుగా ఎం ఏ ఆర్ ఫారూక్, మీరా సాహెబ్, వీఆర్వో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మీరా సాహెబ్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ హాది, సహాయ కార్యదర్శిగా ఆరిఫ్, కోశాధికారిగా ముంతాజ్ బేగం, ఈసి సభ్యులుగా జహీర్ బాబా, బాజీ, షమీ,ఫరీద్, నజీర్, అతిర్, శంషుద్దీన్, యూసుఫ్, యాకుబ్ పాషా, అఫ్జల్ , నవీద్ ఖాన్, సలీం, ఖలీం శంషుద్దీన్ నిజాం అజీజ్ బేగ్, లను నియమించారు..నూతన కమిటీ నియామకం పట్ల ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర రాజ్యాంగ పరిరక్షణ వేదిక ముఖ్య బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు.. ఈకార్యక్రమంలో ఆర్పివి సంస్థ నిజాం పేట అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఖైజర్, అహ్మద్ పాషా, మోమినాన్ అధ్యక్షులు అడ్వకేట్ నూరుల్ హక్, ఆర్.పి.వి. మోమినాన్ కమిటీ గౌరవ సలహాదారులు జనాబ్ సయ్యద్ ఇస్మాయిల్, జనాబ్ హాఫీస్ జాకీ ఉల్లాహ్ సీనియర్ నాయకులు ఖలీల్ అహ్మద్ (విశ్రాంత ఉపాధ్యాయులు), నిజాంపేట ముస్లిం మైనార్టీ నాయకులు, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నజీరుద్దీన్, పాండురంగాపురం మస్జిద్ - ఎ - ఖుబా మాజీ సదర్ మహమ్మద్, తిరుమలాపాలెం మండల అధ్యక్షులు సయ్యద్ సైదా, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ జనాభ్ జహంగీర్, నేలకొండపల్లి మండలం అధ్యక్షులు సుభాని, రెహమాన్, నాయకులు జహీర్, గులాం దస్తగీర్, అబ్దుల్ సత్తార్, మస్తాన్, ఎండీ.జబ్బార్, తాజుద్దీన్, జానీ, అబ్దుల్, మహబూబ్ అలీ, జమీల్, సాజిద్, రహీం, అల్లాబఖశ్, జర్నలిస్ట్ జానిపాషా శుభాకాంక్షలు తెలిపారు.

**57 వ డివిజన్ హనుమాన్ నగర్ వికలాంగుల కాలనీ నూతన కమిటీ నియామకం..**

అధ్యక్ష కార్యదర్శులుగా షేక్ తాజుద్దీన్, షేక్ సైదులు, గౌరవ సలహాదారులుగా గఫూర్, మహమ్మద్ తాజుద్దీన్, రషీద్ మియా, ఉపాధ్యక్షులుగా షేక్ తాజుద్దీన్, సహాయ కార్యదర్శిగా ఖాసీం, కోశాధికారిగా ఉమేరా జానిపాషా, ఈసీ సభ్యులుగా మస్తాన్, రఫీ, బబ్బులు అర్షద్, సిలార్ పాషా, దస్తగిరి సాహెబ్, పుల్లు సాహెబ్ నాసర్ మౌలా సాహెబ్ బడే మియాలు నియమితులయ్యారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 02 సెప్టెంబర్ 2025

# మండల ప్రజావాణి వద్ద ఆందోళనకు దిగిన భార్యాభర్తలు

## -సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ హామీ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

తమ సమస్యను పరిష్కరించాలని రెండుసార్లు ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన పరిష్కారం కాకపోవటంతో భార్యాభర్తలు సోమవారం మండల ప్రజావాణిలో అధికారుల ముందు ధర్నాకు దిగిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన రైతు దంపతులు మండేపూడి బ్రహ్మం, రాణి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం నుంచి చింతకాని మండలం నాగులవంచ వరకు బిటి రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ఈ బీటీ రోడ్డు పోలంపల్లి మైనర్ మీదుగా వెళుతుంది. చొప్పకట్లపాలెం నుంచి దిగు ప్రాంతంగా ఉన్న నాగలవంచ వైపు కాలువ మీదుగా వర్షపు నీరు, వరద నీరు పోయే విధంగా గతంలో ఉండేది. అయితే బీటీ రోడ్డు నిర్మాణం చేసే సమయంలో పిఆర్ అధికారులు, సదర్ కాంట్రాక్టర్ వరద నీరు, వర్షపునీరు నాగులవంచ వైపు దిగువ ప్రాంతానికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోకుండా రోడ్డు నిర్మాణం ప్రారంభించారు. దీంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తమ పొలంలోకి వరద నీరు చేరి పంట పొలం దెబ్బతిన్నదని ఈ విషయాన్ని తాము ప్రజావాణిలో రెండుసార్లు ఫిర్యాదు చేశామని అయినా అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. మరో మార్గం లేకనే ప్రజావాణి అధికారుల ముందు ఆందోళనకు దిగినట్టు వారు తెలిపారు. సమస్యకు స్పందించిన తహసిల్దార్ మద్దెల రమాదేవి సంబంధిత శాఖ అధికారులతో చరవాణిలో మాట్లాడారు. మంగళవారం క్షేత్రస్థాయిలోకి వెళ్లి బాధితుల సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేద్దామని సూచించారు. సమస్యను పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు అంగీకరించారు. సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తహసిల్దార్ బాధితులకు హామీ ఇచ్చారు. దీంతో భార్యాభర్తలు తమ ఆందోళన విరమించారు. వారి వెంట బ్రహ్మం సోదరుడు కుమారుడు మండెపూడి శ్రీనివాసరావు ఉన్నారు.

# డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా 21వ మహాసభ విజయవంతం

## -నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి

## -డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ పాషా.



**వైరా సూర్య ఆర్సిః-**

డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా 21వ మహాసభలు ఆగస్టు 31వ తేదీ మంచికంటి భవనంలో ఉత్సాహభరితంగా, జయప్రదంగా జరిగాయి. ఈ మహాసభలో వైరా పట్టణానికి చెందిన షేక్.నాగుల్ పాషా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా, వేము చిన్నబాబు జిల్లా కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాసభ అనంతరం నూతన జిల్లా ఉపాధ్యక్షుడు షేక్.నాగుల్ పాషా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించకపోవడం వల్ల యువత విపరీత పరిస్థితుల్లోకి వెళ్తున్నారని, చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, మద్యపానం వాడకం పెరుగుతున్న నేపథ్యంలో వాటి నిర్మూలన కోసం పటిష్టమైన చట్టాలు చేయాలని ఆయన సూచించారు. ఈ మహాసభలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీగా ప్రకటించిన నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని, నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, సమాజంలో పెరుగుతున్న గంజాయి, మద్యపానం వాడకాన్ని నిర్మూలించేందుకు చట్టాలు ఏర్పాటు చేయాలని, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టేందుకు కఠినమైన చట్టాలు అమలు చేయాలని పలు తీర్మానాలను ఆమోదించారని తెలిపారు. మహాసభలో ఆమోదించిన తీర్మానాలను భవిష్యత్తు కార్యాచరణగా తీసుకొని, యువతను సమరశీల పోరాటాల్లో భాగస్వామ్యం చేస్తూ యువతను సరైన మార్గంలో నడిపించేందుకు డివైఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

# పాస్టర్ జయరాజు ఇకలేరు

## -ఈ లోకం స్థిరము కాదు పరలోకమే స్థిరం

## -నిస్సి ఫేయిత్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు పాస్టర్ మోజేష్ కొర్ని





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

పల్లె పల్లెల్లో దేవుని సువార్త సునాదాన్ని చాటిన పాస్టర్ వంగూరి జయరాజు క్రీస్తు నందు మృతి.మండల పరిధిలోని గువ్వలగూడెం గ్రామంలో నివాసముంటూ పలు పల్లెల్లో ఏసుక్రీస్తు సువార్తను ప్రకటించిన జయరాజు మరణం బాధాకరమని నిస్సి ఫెయిత్ చర్చి వ్యవస్థాపకులు మోజేష్ కొర్ని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ లోకం స్థిరము కాదు పరలోకమే స్థిరం అని అన్నారు.క్రీస్తు దాసుడు పౌలు చెప్పినట్టుగా నా మట్టుకు అయితే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభమని బ్రతికి మరణిస్తే పరలోక రాజ్యం వారిదని గుర్తు చేశారు.జయరాజ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అంతిమయాత్రలో కొనసాగి భూస్థాపిత కార్యక్రమంలో పాల్గొన్నారు. మృతదేహాన్ని పలువురు పాస్టర్లు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.సందర్శించిన వారిలో పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు బివి రత్నం,నిస్సి ఫేయిత్ మినిస్ట్రీస్ దైవ సేవకులు,నేలకొండపల్లి పాస్టర్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు.కే.ప్రసంగి, పలువురు పాస్టర్లు అంతిమయాత్రలో పాల్గొని ప్రార్ధన చేశారు.

# లారీ బస్సు ఢీ 15 మందికి గాయాలు





**సూర్య మేజర్ న్యూస్ వైరా :**

ఖమ్మం. జిల్లా వైరా మండలం స్టేజి పినపాక బ్రిడ్జి వద్ద ఎదురుగావస్తున్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణి స్తున్న 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి మణుగూరు నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు వైరా నుంచి తల్లాడవైపు ఎదురుగా వస్తున్న లారీని అతివేగ ంగా ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి దీంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకు న్నారు వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ ప్రయాణికులను అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు దీంతో ప్రమాద రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు ప్రమాద సంఘటన స్థలాన్ని వైరా ఏసిపి రహమాన్ సిఐ సాగర్ %వా×% పి రామారావు పరిశీలించి కేసు నమోదు చేశారు.

# వసతి గృహాల పట్ల ప్రభుత్వం కు చిత్తశుద్ధి లేదు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ వసతి గృహాల పట్ల పాలకులకు చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సొడెపొంగు ప్రశాంత్ అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహాలను యూత్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. వసతి గృహాల ఆవరణం అంతా పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. విద్యార్థులు ఎదుర్కంటున్న సమస్యల పై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంక్షేమ వసతి గృహాలలో సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. విద్యార్థుల కు కనీస వసతులు లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.మోనూ ఖచ్చితంగా పాటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఇంట్లో ఉండే భావన కలిగించేలా సౌకర్యాలు కల్పించాలని కోరారు.లేని పక్షంలో క్షేత్ర స్థాయిలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.విద్యార్థుల మెస్ చారీలతో పాటు కాస్మోటిక్ చారీలు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముక్తవరపు కిషోర్,పట్టణ అధ్యక్షుడు పగిడికత్తుల శ్రీకాంత్,వినయ్,విజయ్, సాయి,దీపక్,వేణు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాగులో మునిగిన పంచాయతీ ట్రాక్టర్




**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్‌న్యూస్‌)-** మండలానికి చెందిన ఓ పంచాయతీ ట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వాగులో మునిగిపోయింది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ముర్రేడు వాగు ఒక్కసారిగా పొంగడంతో పంచాయతీ ట్రాక్టర్ వరద నీటిలోనే ఉండిపోయింది. అసలే నిధులు లేక పంచాయితీలో అభివృద్ధి పనులు,పారిశుద్ధ పనులు నత్త నడకన సాగుతూ ఉంటే హేమచంద్రపురంకు చెందిన పంచాయతీ ట్రాక్టర్ ను పంచాయతీ పనుల అనంతరం ట్రాక్టర్ ను పంచాయతీ కార్యాలయంలో పెట్టకుండా ముర్రేడు వాగు వద్ద ఎందుకు వదిలేశారు.దీనికి కారకులు ఎవరు.. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ట్రాక్టర్ నీళ్లలో మునిగిపోయింది అని అధికారులపై పంచాయతీ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పుడు ఈ రిపేరు ఖర్చు అంతా ఎవరు భరిస్తారు దీని కారకులపై చర్యలు తీసుకుంటారా అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇలా జరిగింది అంటూ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటన జరిగినా అనంతరం జెసిబి పెట్టి ట్రాక్టర్ ను బయటకు తీసుకువచ్చి పంచాయతీ కార్యాలయం ముందు పెట్టడం కొసమెరుపు.

# గణేష్ మండపంలో అన్నదానం..



**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** వినాయక చవితిని పురస్కరించుకొని మండల పరిధిలోని రాజాపురం గ్రామంలోని రెడ్డి బజార్లో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా సోమవారం మండప నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, గణపతి రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కవిత, సమత, శ్రీదేవి, మంగతాయారు, కమల, సువాసిని, అరుణకుమారి, మాధవి, సత్యవాణి, రాణి, యూత్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నేతను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)-** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దడిగల మల్లేష్ ను చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ బాధ్యులు పరామర్శించారు. చంద్రుగొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దడిగల మల్లేష్ ఇటీవల హార్ట్ ప్రాబ్లం కు గురయ్యారు. ఇటీవలే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. సోమవారం మండల బిఆర్ఎస్ బాధ్యులు మల్లేష్ ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు, గానుగపాడు సహకార సంఘం సొసైటీ డైరెక్టర్ ఉన్నం నాగరాజు, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, మండల రైతు సమన్వయం సమితి మాజీ నాయకులు నరుకుల్ల వాసు, మాజీ సర్పంచులు పొండ్ల అంజన రావు, పూసం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ చాపలమడుగు రామరాజు, ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ బానోతు బాల్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెం వెంకటేశ్వర్లు, మండల యువజన ప్రధాన కార్యదర్శి పోశం హనుమంతురావు, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలి


**భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్టియు)రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనురాధ**




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) -** భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డు పథకాలను ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనురాధ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక గోవింద్ సెంటర్లో గల పెన్షనర్ల భవనంలో ఏర్పాటుచేసిన భవన నిర్మాణ కార్మికుల మండల సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు.సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వాలు ఇతర పథకాలకు దారిమళ్లిస్తూ భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డు పథకాల అమలులో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు.అందమైన భవనాలు కడుతున్న భవననిర్మాణ కార్మికులకు కనీసం సొంత ఇల్లు కూడా లేక దుర్భరమైన జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.భవన నిర్మాణ రంగంలో 37రకాల పనులు నిర్వహిస్తున్న కార్మికులు ఉన్నప్పటికిని సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరడానికి కూడా అనేక ఇబ్బందులను కలిగిస్తున్నారని అన్నారు.భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని ప్రమాదవశాత్తు మరణిస్తే రూ 10లక్షలు, సహజ మరణానికి, అంగవైకల్యానికి రూ 5 లక్షలు,ప్రసూతికి, వివాహానికి రూ 1లక్ష ,దహన సంస్కారాలకు రూ 1లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులతో అడ్వైజర్ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని కార్మికులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు బొర్ర రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొక్కు సారంగపాణి, జె.సీతా రామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రావూరి ఉపేందర్ రావు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో భూక్యా బాల,సక్రాం, బొమ్మలబోయిన వెంకన్న,ఊకే అబ్బయ్య,మూగల రమేష్, గుగులోత్ సురేందర్, సండూరి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు..




పొంగిపొర్లుతున్న వాగులు వంకలు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలో ఆదివారం రాత్రి కురిసిన కొండపాత వర్షానికి మండలంలో ఉన్న వాగులు వంకలు పొంగిపొర్లుతూ భయానకంగా మారాయి. మండలంలోని రహదారులు జలదిగ్బంధంలో ఉండడంతో పలు గ్రామాలలోకి రాకపోకలు నిలిచిపోయాయి ప్రధాన జాతీయ రహదారిపై వర్షపు నీరు అధికంగా చేరడంతో రహదారిపై వెళుతున్న వాహనాలను సుమారు నాలుగు గంటలసేపు నిలిపివేశారు. మూడు గంటల పాటు కురిసిన వర్షానికి మండలంలో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. రాష్ట్రంలోనే అధిక శాతం వర్షపాతం నమోదైన మండలంగా దమ్మపేట నిలిచింది. ఈ క్రమంలోనే కురిసిన వర్షానికి మండలంలోని కొన్ని ప్రాంతాలలో పామాయిల్ తోటలు, వరి పంటలు నీట మునిగాయి. గ్రామపంచాయతీలోని నెమలిపేట గ్రామంలోని నివాసాలలోకి భారీగా వర్షపు నీరు చేరడంతో గ్రామస్తులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

# కరాటే పోటీల్లో మైనారిటీ విద్యార్థుల ప్రతిభ

**అభినందించిన ఇల్లందు సిఐ టి.సురేష్**



**ఇల్లందు, ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్) -** కరాటే పోటీల్లో మైనార్టీ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ, వివిధ జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించారు. హైదరాబాద్, మెదక్, కరీంనగర్, ఉమ్మడి ఖమ్మం వంటి జిల్లాల విద్యార్థులు ఇటీవల జరిగిన పోటీలలో విజయాలు సాధించి, జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తున్నారు.వివిధ పోటీలలో విద్యార్థుల విజయాలు జాతీయస్థాయి కరాటే పోటీలు ఆగస్టు 2025లో హైదరాబాద్‌లోని రెంజుకి షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థులు పతకాలు సాధించారు.ఇల్లందులోని మైనారిటీ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో బంగారు పతకాలు సాధించినందుకు గాను ఇల్లందు ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్ హైదరాబాదులో జరిగిన ఈ కరాటే పోటీల్లో విద్యార్థులు సాధించిన షీల్డ్, సర్టిఫికెట్లు వారికి అందజేసి అనంతరం మాస్టర్ సంపత్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్, ఎస్ఐ హసీనా, కరాటే మాస్టర్ సంపత్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన ప్రమాదం!



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో టిప్పర్ లారీ ఆగి ఉన్న వాహనాలను ఢీ కొట్టిన సంఘటన సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి నుండి బొగ్గు లోడుతో కొత్తగూడెం వైపు వెళ్తున్న లారీ చంద్రుగొండ బస్టాండ్ ఎదురుగ ఉన్నా వాటర్ ప్లాంట్ సమీపంలో ఆగింది. టిప్పర్ డ్రైవర్ ఇంజన్ ఆపకుండా లారీ దిగి పక్కనే ఉన్నా పాన్ షాప్ వద్దకు వెళ్ళాడు, ఈ సమయం లో వాలుగా ఉన్నా రోడ్డు పై లారీ నిదానం గా ముందుకు కదిలింది. ఎదురుగ ఉన్న బైక్ ను తగిలి వాటర్ ప్లాంట్ యజమానికి చెందిన ట్రాలీ వాహనాన్ని ఢీ కొట్టి ఆగింది. నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ప్రమాద సమయంలో ఎవరు లేకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# ఇల్లందుని ఏలుతున్న కోతులు, కుక్కలు, పశువులు






### కోతుల దాడిలో ఇటీవల నలుగురికి, నేడు వృద్ధురాలుకి గాయాలు

### కుక్కల దాడిలో అనేకమందికి గాయాలు

### పశువులు రోడ్లపై బైఠాయించడంతో వాహన చోదకుల ఇబ్బందులు

### మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలని ప్రజల డిమాండ్

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు పట్టణాన్ని ఒక రకంగా చెప్పాలంటే కోతులు, కుక్కలు, పశువులు ఏలుతున్నాయి. పట్టణంలోని 24 వార్డుల్లో ఎక్కడ చూసినా కోతులు, కుక్కలను గురించే ప్రజలు మాట్లాడుకోవడం గమనార్హం. స్కూల్ కి వెళ్లే చిన్న పిల్లల దగ్గర నుండి వృద్ధులు, మహిళలు కోతుల, కుక్కల పక్కనుండి వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్ళవలసి వస్తున్నది. ముఖ్యంగా కోతులు ఇళ్లలోకి చొరబడి తినుబండారాలను ఎత్తుకెళ్లడం, అడ్డం వచ్చిన వారిని భీకరంగా కరవడం, ఇండ్లలో పెంచుకునే కూరగాయల మొక్కలను పీకి పారేయడం, పండ్లను కొరికిపారేయడం లాంటి చిలిపి పనులను చేస్తుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇటీవల ఆర్ అండ్ ఆర్ కాలనీ, నెంబర్ 2 బస్తి, ఇందిరానగర్, కాకతీయ నగర్, స్టేషన్ బస్తి, 24 ఏరియా, పాత ఇల్లందులపాడు తదితర ప్రాంతాల్లో పలువురుని తీవ్రంగా గాయపరిచాయి కూడా. మున్సిపాలిటీ వారు గతంలో నామమాత్రం గానే కోతులను బంధించి తీసుకెళ్లారు. ఆయన కూడా వాటి సంతతి రెట్టింపు అయిపోయి పట్టణంలో నానా బీభత్సవాన్ని సృష్టిస్తున్నాయి. అదేవిధంగా కుక్కలు కూడా పట్టణంలో అనేక చోట్ల గుంపులు గుంపులుగా వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. బస్సు దిగి రాత్రి వేళ ఇంటికి వెళ్లాలనుకునే పాదాచారును కుక్కలు వెంబడిస్తూ కరుస్తున్నాయి. మున్సిపాలిటీ వారు గతంలో కొన్ని కుక్కలను ఇక్కడ నుండి తీసుకువెళ్లిపోయినప్పటికీ మళ్లీ వాటి సంతతి పెరిగిపోయి పట్టణంలో ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా కనిపిస్తున్నాయి. అంతేకాకుండా ఇందులో పిచ్చికుక్కలు కూడా ఉండటంతో ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్ళవలసి వస్తుంది. ఇప్పటికైనా మున్సిపాలిటీ వారు కోతులు, కుక్కలను పట్టి తరలించే ప్రక్రియను చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇకపోతే పశువులు కూడా పట్టణంలో అధికంగానే ఉన్నాయి. రాత్రి వేళల్లో రోడ్లపై బైఠాయించడంతో వచ్చిపోయే వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. దూర ప్రాంతాల నుండి ఇల్లందు మీదుగా వెళ్లే లారీ డ్రైవర్లు, ఆర్టీసీ బస్సు డ్రైవర్లు సైతం పశువులు రోడ్లపై ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మధ్యకాలంలో మున్సిపల్ అధికారులు పశువులను వాటి యజమానులకు అప్పజెప్పినప్పటికీ మళ్లీ అక్కడ నుండి తప్పించుకొని రోడ్లపైకి రావడం తో ఇబ్బందులు యధావిధిగానే ఉన్నాయి.

### కోతుల దాడిలో వృద్ధులాలికి తీవ్ర గాయాలు

స్థానిక 12వ వార్డు కు చెందిన వృద్ధురాలును సోమవారం కోతుల మంద కరవడంతో తీవ్రగాయాలకు గురి అయింది. వార్డులో వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఆ వృద్ధురాలు ఇంటి నుండి బయలుదేరగా కోతుల మంద వచ్చి మీద పడి తెరవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడ వారు వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు.

# కాంగ్రెస్ నాయకుడి అనుచిత వ్యాఖ్యలను ఖండించిన అన్ని రాజకీయ పార్టీలు

### ప్రజా సమస్యలను ప్రచురిస్తే అనుచిత వ్యాఖ్యలకు దిగుతారా

### ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది దానిని ప్రచురించే బాధ్యత మీడియాది

### ప్రజా గొంతుకను అణగదొక్కాలని చూస్తే చూస్తూ ఊరుకోం..

### బిఆర్ఎస్, బిజేపి, సిపిఐ(ఎం), సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, టిడిపి, ఎమ్మార్పీఎస్




**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) –** జర్నలిస్టుపై కాంగ్రెస్ కార్యకర్త చేసిన అనుచిత వ్యాఖ్యలను మండలంలోని అఖిలపక్ష పార్టీలు బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం, టిడిపి, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ, అలాగే ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయా పార్టీల ఆధ్వర్యంలో అనుచిత ఆరోపణలు, వ్యాఖ్యలను, తీవ్రంగా ఖండిస్తూ జర్నలిస్టులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిప్పనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో కళ్లకు కనిపించినట్లుగా వికలాంగురాలు, ఒంటరి మహిళ, అలాగే కొంతమంది మహిళలు బహిరంగంగా మేము డబ్బులు ఇస్తేనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తారా అని ప్రశ్నించగా అదే మాటను మీడియా ద్వారా పత్రికల ద్వారా ప్రచురించడం జరిగింది. ఈ విషయంపై అధికార పార్టీ నాయకులు బాధితులకు అండగా ఉండి భరోసా కల్పించాల్సింది పోయి. మీడియా జర్నలిస్టులపై, తప్పుడు ఆరోపణలు వ్యాఖ్యలు చేయడాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జీతభత్యాలు లేకుండా నిరంతరం సమాజం కోసం పనిచేస్తున్న వారు ఎవరైనా ఉన్నారు అంటే అది కేవలం జర్నలిస్టులు మాత్రమే అన్నారు. వారు వృత్తి ధర్మంలో భాగంగా రాత్రనకా పగలనక కష్టపడుతూ ప్రజా క్షేమమే పరమావధిగా భావిస్తూ పనిచేస్తున్నారని అలాంటి వారిపై అసత్య ఆరోపణలు వ్యక్తిగత ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. పార్టీ కార్యక్రమాలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పుట్టినరోజు వేడుకలు, చావులు, దినాలు, ఇలా అనేక వార్తలు రాసినప్పుడు జబ్బలు కొట్టుకునే నాయకులు, ప్రజలు చెబుతున్న సమస్యలను రాస్తే అది మీకు చెడుగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. జర్నలిస్ట్ పై వ్యక్తిగత దూషణలు ఆరోపణలు చేయడాన్ని బట్టి చూస్తుంటే ఇది ప్రజాస్వామ్య పై గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని మేము రాజ్యాంగాన్ని కాపాడుతున్నాము అంటున్నారు ఇక్కడ చూస్తే జర్నలిస్టులపై చేస్తున్న అసత్య ఆరోపణలు, దూషణలను బట్టి చూస్తుంటే, కాంగ్రెస్ రాజ్యాంగంలా కనిపిస్తుందన్నారు. చేతుల్లో రాజ్యాంగం బుక్కులు పట్టుకోని ఇలాంటి పనులు చేయడం భారత రాజ్యాంగాన్ని అపహస్యం చేసినట్లేనన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతాయిగూడెం మాజీ సర్పంచ్ పాండ్ల అంజన్ రావు, బెండలపాడు మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కేలోత్ శ్రీనివాస్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ చాపలమడుగు రామరాజు, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఎలమందల లక్ష్మణరావు, సిపిఎం మండల కార్యదర్శి పెద్దిని వేణు, బిజెపి మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు, టిడిపి మండల అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ డివిజన్ కార్యదర్శి వరికూటి వెంకట్రావు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చాపలమడుగు వెంకటేశ్వర్లు, సామాజికవేత్తలు, తీవ్రంగా ఖండించారు.

# నర్సిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన సిపిఎం నాయకులు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలం మల్లెల మడుగు గ్రామ పంచాయతీలోని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సోలాపూర్ నర్సిరెడ్డి అకాల మరణం చెందడంతో వారికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గం బాల నరసయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి దండి రాములు, గొడుగు వెంకన్న, బొడ్డు రాములు,తుం వెంకన్న, పగడాల అశోక్‌రెడ్డి, తునికేసి సుధాకర్ రెడ్డి ఆవల సుధాకర్, సింగం సత్యనారాయణ, మంగి వెంకటరమణ, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# ఎదురుగడ్డలో అంగరంగ వైభవంగా గణనాధుని పూజా కార్యక్రమాలు



పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్‌న్యూస్)–** మండలపరిధిలోని ఎదురుగడ్డలో టీం గరుడ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. మాలోత్ విఘ్నేష్ ఆహ్వానం మేరకు వారి బృందం ఏర్పాటుచేసిన గణనాధుడి వద్ద టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి విఘ్నాలు లేకుండా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందేలా చూడాలని ఆకాంక్షించారు. విఘ్ననాయకుడి దీవెనలతో ప్రశాంత వాతావరణంలో గణపతి నిమజ్జన కార్యక్రమాలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీం గరుడ సభ్యులు,స్థానిక నాయకులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కొల్లు పద్మ



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని శ్రీనగర్ ఇందిరానగర్ అశోక్ నగర్ లలో వినాయక మండపాల వద్ద శ్రీనగర్ సీనియర్ మాజీ తాజా ఎంపీటీసీ గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారు కొల్లు పద్మ, గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్ ముఖ్య అతిథిలుగా విచ్చేసి అన్న ప్రసాదం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పది అని ఈ నవరాత్రులు ఆ బొజ్జ గణపయ్య ని ఎంతో నిష్టగా పూజించి నిమజ్జనం అనేది శోభాయమానంగా చేయాలన్నారు. గణేష్ విగ్రహాలను ఈనెల 6 వ తేదీన సాయంత్రం 5 గంటలకు ప్రకాశం స్టేడియంకి చేరుకోవాలని అక్కడ నుండి అందరం కలసి సూపర్ బజార్ వరకు అంగరంగ వైభవంగా శోభాయమానంగా వెల్లి అక్కడ స్టేజి ఉంటుందని తెలిపారు. ఉత్సవ కమిటీ తరపున గణేష్ నికి పూలమాలలు సమర్పించి ఆ గౌరమ్మ తనయుడు ని ఘణంగా గంగమ్మ ఒడిలోకి సాగనంపుదామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీఉప సర్పంచ్ లగడపాటి రమేష్,కమిటీ సభ్యులు నాగశ్రీ, రమాదేవి, పద్మావతి,శారద, శ్రవంతి, సుజాత, శోభారాణి, కళ్యాణి, వెంకటలక్ష్మి, రాజమ్మ, కళ్యాణి, రవికుమార్, భాస్కర్, నాగేశ్వరరావు, రఘు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి సంరక్షణపై రైతులకు అవగాహన




**అశ్వారావుపేట రూరల్,సూర్య (మేజర్ న్యూస్)** – వర్షపు నీటిని భూమిలోకి ఇంకింప జేయడం ద్వారానే భూగర్భజలాలు వృద్ధి చెందుతాయని అశ్వారావుపేట అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత్ కుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు స్రవంతి, డాక్టర్ పి ఝాన్సీ రాణి అన్నారు. సోమవారం మండలంలోని మల్లయిగూడెం గ్రామ రైతులకు జల సంరక్షణ, భూసార పరీక్ష కార్డులపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు కందకాలను, వాలుకు అడ్డంగా నీటి గుంతలను తవ్వుకోవాలన్నారు. వర్షపు నీటిని భూమిలో ఇంకింపజేసుకుంటే బోరు బావుల్లో నీరు సరిపడగా లభ్యమవుతుందని తెలిపారు. రైతులు వర్షపు నీటిని సంరక్షించుకునేందుకు తమ పొలాల్లో సామూహికంగా కందకాలు తవ్వుకోవాలని సూచించారు. కందకాలు తవ్వుకున్న ప్రాంతాల్లో గతంలో ఎండిన బావుల్లో నీరు లభిస్తుందని అన్నారు. వాలుకు అడ్డంగా దున్నుకోవడం, రాతికట్టడాలు లాంటి జలసంరక్షణ పద్ధతులు పాటించాలని తెలిపారు. వర్షాకాలంలో వృథా అయ్యే నీటిని నేలలో ఇంకింప జేస్తే కరువు సమస్య నుంచి విముక్తి పొందవచ్చన్నారు. ఇక మట్టి నమూనాలు ఎలా స్వీకరించాలి, భూసార పరీక్ష కార్డు ఫలితాల ఆధారంగా ఎలా పంటలు వేసుకోవాలని క్లుప్తంగా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి శివరాం ప్రసాద్ మాట్లాడుతూ నీటి కుంటల నిర్మాణంలో వచ్చే సబ్సిడీల గురించి వివరించారు. భూసార పరీక్షలను కచ్చితంగా చేపించుకోవాలని రైతులకు సూచించారు. డాక్టర్ పి.ఝాన్సీ రాణి నీటి కుంటల గట్ల మీద వేసుకోదగ్గ పంటల యజమాన్యం పద్ధతులను, పంటల రకాలను గురించి తెలియజేశారు.

# 21వార్డులో మహా అన్నదాన కార్యక్రమం





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**– ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 21వార్డులో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ బానోత్ రవినాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మహారాజ్ మండపంలో సోమవారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక గణేష్ మహారాజ్ కమిటీసభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, ప్రధాన కార్యదర్శి జాఫర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండపల్లి కోటయ్య, నారాయణ, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, గుండంపెల్లి సతీష్, పగడాల చందు, చెన్నమల్ల రామకృష్ణ, మల్లేశ్వరి, కొండూరు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక పోటీలో శెట్టిపల్లి లహిరి ప్రతిభ

### రవీంద్రభారతిలో ఘన సన్మానం




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – పాల్వంచకు చెందిన నృత్య కళాకారిణి, సుశీల విజయ్ కుమార్ నాట్యాలయ డాన్స్ స్కూల్ చిన్నారి శెట్టిపల్లి లహరి అద్భుత ప్రతిభ కనబరిచింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లహరిని ఘనంగా సత్కరించారు. జాతీయ జనపద కళ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆగష్టు 31న హైదరాబాద్ రవీంద్ర కళా భారతిలో బాషా సాంస్కృతిక శాఖ యువ కళావాహిని సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర జానపద సంఘ ఆధ్వర్యంలో చిన్నారిని పొగడ్తలతో ముంచెత్తారు. గౌరవ అధ్యక్షులు కెవి రమణా చారి ఐఎయస్, రాష్ట్ర అధ్యక్షులు మామిడాల హరికృష్ణ, ముఖ్య సలహాదారు సారపల్లి కోండలరావు, రాష్ట్ర అధ్యక్షులు వంగా శీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు లింగయ్య, కార్యదర్శి పమ్మి రవి, లక్ష్మినారాయణ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, ప్రధాన కార్యదర్శి కవితలు డాన్స్ స్కూల్ చిన్నారి శెట్టిపల్లి లహిరిని శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కళాకారుల అధ్యక్షులు గద్దర్ బాషా, ప్రధాన కార్యదర్శి, డాన్స్ మాస్టర్ జానకిరామ్, ప్రచార కార్యదర్శి కనకం కోమరయ్య లు డాన్స్ స్కూల్ చిన్నారి లహిరిని అభినందించారు. 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సంజయ్ నగర్‌లో కూలిన ప్రహరీ గోడ





### భారీ వర్షాలకు పొంగుపొర్లుతున్న మొర్రెడు వాగు

### ప్రాణనష్టం వాటిల్లకుండా ముందోస్తు చర్యలు చేపట్టాలి

### మాజీ సర్పంచ్ భూక్య పద్మ

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్‌న్యూస్)**– మండలపరిధిలోని మొర్రెడు వాగు వరదల వలన ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా అధికారులు ముందోస్తు చర్యలు చేపట్టాలని సంజయ్ నగర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ భూక్య పద్మ అన్నారు. వరదల కారణంగా సంజయ్ నగర్ గ్రామ పంచాయతీ ఉపేంద్ర కాలనీలో గల బాణోత్ బావుసింగ్, కౌసల్య ఇంటి ప్రహరీ గోడ , బాత్రూమ్ గదులు కులడంతో సమాచారం తెలుసుకున్న ఆమె ఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. వరదల కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా భూక్య పద్మ మాట్లాడుతూ సంజయ్ నగర్ పరిధిలో మొర్రెడు వాగు ఉద్రిక్తంగా కారణంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని కోరారు. మొర్రెడు వాగు ఉద్రిక్త వరదల వలన వాగు సమీపంలో ఉన్నటువంటి ప్రజలకు భవిష్యత్ లో అనేక నష్టాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని దీనికి శాశ్వత పరిష్కారం కాంక్రీట్ వాల్ నిర్మాణం పనులు త్వరగతిన చేపట్టాలని జిల్లా అధికారులను,నాయకులను కోరారు. కాంక్రీట్ వాల్ ఏర్పాటు వలన చుట్టుపక్కల ఇండ్లకు భద్రత కల్పించినట్టు ఉంటుందన్నారు. భారీ వర్షాల కారణంగా మొర్రేడు వాగు ఎన్నడూ లేని విధంగా వరదలతో పొంగిపొర్లతుండటంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారన్నారు. భారీ వర్షాకాల దృష్ట్యా వాగు సమీపంలో నివాసం ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దు చేయాలి

### నేడు జరిగే ఏఐఎస్ఎఫ్ కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయండి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్




**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**– విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. సోమవారం శేషగిరి భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వరక అజిత్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పున ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నా విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించకపోవడం శోచనీయమని అన్నారు. గత విద్యా సంవత్సరం వివిధ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాక కళాశాల నుండి ఇంతవరకు వారి సర్టిఫికెట్లు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని ప్రగల్బాలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంవత్సరం పున ప్రారంభమై నెలలు గడుస్తున్నా ప్రభుత్వ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో సంక్షేమ హాస్టల్లో గురుకులాల్లో మౌలిక వసతులు లేక బోధన బోధనేతర సిబ్బంది లేక ప్రభుత్వ విద్యారంగం ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఈ క్రమంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ రూ 8,300 కోట్ల బకాయిలు విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్లో బకాయి మెస్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న జిల్లాలోని విద్యార్థులను ఐక్యం చేసి కలెక్టరేట్ ముట్టడిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, నాయకులు మహేష్, నవీన్, కళ్యాణ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి

### వాహనదారులకు ఇక్కట్లు

### అస్తవ్యస్తంగా డ్రైనేజ్ నిర్మాణం

### పట్టించుకోని అధికారులు



**చుంచుపల్లి, సూర్య, (మేజర్ న్యాస్)** – భారీ వర్ష కారణంగా వరద నీరు మండలంలోని విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఖమ్మం కొత్తగూడెం ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు చేరటం వల్ల ఆ ప్రాంతం చెరువును తలపించేలా విధంగా మారింది.వాహనా దార్లకు ఇక్కట్లు తప్పలేదు, పాదచార్లు ఆ మార్గంగా గుండ వెళ్లాలంటేనే జంకుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే ప్రయాణం చేయాలన్న, నడిచి వెళ్ళనన్న నరక యాతన పడుచున్నారు. అభివృద్ధి చెందుతున్న విద్యానగర్ లో వర్షాకాలంలో ఈ సమస్య స్థానికులకు ప్రయాణికులకు తలనొప్పిగా మారింది. ప్రధానంగా కింగ్ ఇంపీరియల్ హోటల్ వద్ద ప్రధాన రహదారిపై ప్రతి ఏటా వర్షాకాలంలో రోడ్డుపై నీరు చేరటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనంతటికీ కారణం ప్రధాన రహదారిపై డ్రైనేజీలు మూసుకుపోవటం వల్ల, గతంలో పంట పొలాలకు ఏర్పరిచిన చెరువు కాలువలు మూసుకుపోవటం వల్ల ఈ సమస్య తలెత్తుతుందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు మిగతా సమయంలో పట్టించుకోకుండా కేవలం ఇలాంటి సందర్భంలో మాత్రమే వచ్చి తూతూ మంత్రంగా రోడ్డుపై నిలిచిన వరద నీరును మళ్లించి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు పట్టించుకోని దీనికి శాశ్వత పరిష్కారముగా రోడ్డు ఇరువైపులా ఆక్రమించుకున్న డ్రైనేజీలను, తూము కాలువలను గతంలో ఎలా ఉన్నాయో, ఆక్రమణకు గురైన డ్రైనేజ్, తూము పంట పొలాల కాలువల విస్తీర్ణం ఏర్పరిచినచో, వరద నీరు రోడ్లపై నిలువకుండా, ప్రజలకు , ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులకు విన్నవించుకుంటున్నారు.



# డ్రైనేజీ ఆక్రమించి అక్రమ కట్టడాలు






### వలన నడిరోడ్డుపై వర్షపు నీరు నిల్వ
### ప్రయాణికుల భద్రతను గాలికి వదిలేసిన అధికారులు
### డ్రైనేజీ ఆక్రమించి భవనాలు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలి
### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు
### విద్యానగర్ ప్రధాన రహదారిని సందర్శించిన సిపిఎం బృందం

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** చెరువుని తలపించే విధంగా విద్యానగర్ ప్రధాన రహదారి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుని తలపించే విధంగా మారిన విద్యానగర్ ప్రధాన రహదారిని సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చింతలచెరువు నుండి వస్తున్న వరద, అలాగే వర్షపు నీరు రామవరం గోధుమ వాగులో కలవకుండా డ్రైనేజీలు ఆక్రమించి బిల్డింగులు నిర్మించడం వలన నడిరోడ్డు మీద నీళ్లు ఆగుతున్నాయన్నారు. దీనివలన ప్రయాణికులు చుట్టుపక్కల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంచాయతీ అధికారులు పరిశీలన చేయకుండా అనుమతులు ఇవ్వడం వలన డ్రైనేజీలు కూడా ఆక్రమించి బిల్డింగులు నిర్మించారని దీనివలన గోధుమ వాగులో కలవాల్సిన నీరు నడి రోడ్డుపై నిల్వ ఉంటుందని ఆయన తెలియజేశారు. ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడిచి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు కడుతున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే డ్రైనేజీలను సైతం ఆక్రమించి ఇల్లు కడుతున్నారని దీనివలన స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. డ్రైనేజీలు నిండిపోయి రోడ్డుమీద నుండి నీళ్లు ఇళ్లలోకి కూడా చేరడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే పంచాయతీ అధికారి స్పందించి డ్రైనేజీలపై నిర్మించిన బిల్డింగ్లను తొలగించాలని డ్రైనేజీలు నిర్మించి రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరి లక్ష్మి, నందిపాటి రమేష్, సీనియర్ నాయకులు కె హెచ్ ప్రసాద్, ఎం.ఎస్ ప్రకాష్, టౌన్ కమిటీ సభ్యులు మంద నాగకృష్ణ, ప్రమోద్, సతీష్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై రేవంత్ సర్కార్ ఆరోపణలు పచ్చి అబద్ధాలు

### కాళేశ్వరంపై కాంగ్రెస్ తీరుకు బీఆర్ఎస్ శ్రేణుల నిరసన



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** అసెంబ్లీలో కాళేశ్వరం చర్చ సందర్భంగా పచ్చి అబద్ధాలు మాట్లాడి వివరణ ఇవ్వకుండా హరీష్ రావుని పదేపదే అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం ఇల్లందు జగదాంబ సెంటర్లోని తెలంగాతల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగలా రాజేందర్, పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీల ఆధ్వర్యంలో శ్రేణులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయటం జరిగింది. ఈ సందర్భంగా దిండిగాలా రాజేందర్, అబ్దుల్ నబీలు మాట్లాడుతూ..మాజీ జస్టిస్ పిసి గోష్ కాళేశ్వరం నివేదికపై నిన్న అసెంబ్లీలో చర్చకు ఆహ్వానించడం జరిగిందనీ కానీ ఆనివేదికలో పొందుపరిచిన విషయాలు వాస్తవ దూరాలని సమగ్రంగా అనుమతులను ఉత్తర ప్రత్యుత్తరాలను పరిశీలించకుండా కాంగ్రెస్ పార్టీ నివేదికలను తయారుచేసి అసత్యాలను అబద్దాలను ప్రచారం చేసి తెలంగాణ కరువు ప్రాంతానికి నీరు అందించిన అపర భగీరథుడు కేసీఆర్ ని అప్రతిష్టపాలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ శతవిధాల ప్రయత్నం చేసిందన్నారు. ఆనివేదికలోని లోటుపాట్లను ఎత్తిచూపుతున్న హరీష్ రావుని పదేపదే అడ్డుకుంటూ ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ఉండి కనీస పరిజ్ఞానం లేని అడ్డదిడ్డమైన ప్రశ్నలు వేస్తూ సభాకాలాన్ని వృధా చేశారనీ అంతేకాకుండా సాక్షాత్తు మంత్రులు, ముఖ్యమంత్రి సభలో పచ్చిఅబద్ధాలు ఆడుతూ నివేదికను మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నం చేశారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం విలువ 87వేల కోట్లు కానీ కాంగ్రెస్ పార్టీ పదేపదే ఈప్రాజెక్టులో లక్షకోట్ల అవినీతి జరిగిందని అనటం వారి గోబెల్స్ ప్రచారానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జబ్బార్, నారపాక వసంత్, లలిత్ పాసి, సన రాజేష్, పాలడుగు రాజశేఖర్, సుందరగిరి శ్రీను, గడ్డి శ్రీను, వంగ సునీల్, శ్రీకాంత్, ఇమ్రాన్, ఖమ్మ, రాంలాల్ పాసి, కిషన్ పాసి, సర్దార్, రఘువీరారెడ్డి, రవిగౌడ్, మండల నాయకులు దేరంగుల పోశం, దేవ్లా, చిన్నారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి స్థాయి 55వ రక్షణ వార్షికోత్సవంలో జెకె 5 ఓసికి బహుమతులు




**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి స్థాయి 55వవార్షిక రక్షణ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. జెకెఓసి గనికి పలువిభాగాలలో ఉత్తమ బహుమతులు అందుకున్నారుసింగరేణి స్థాయి 55వ వార్షిక రక్షణ వార్షికోత్సవాల బహుమతుల ప్రధానం కార్యక్రమం శ్రీరాంపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజీఎంఎస్ ఉజ్వల ధన్బాద్, డివైజిఎంఎస్ కన్నాన్ మరియు సింగరేణి చైర్మన్ ఆండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. గత సంవత్సరం స్థానిక జెకెఓసి రక్షణ వారోత్సవాలలో అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. అందుకు గాను సింగరేణి వ్యాప్తంగా ఉపరితల గనుల విభాగంలో జెకెఓసి మొదటి స్థానంల్లో నిలిచింది శ్రీరాంపూర్ లో నిర్వహించిన వార్షికోత్సవంల్లో ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య ,ఏరియా రక్షణ అధికారి మహ్మద్ జాకీర్ హుస్సేన్, జెకెఓసి గని మేనేజర్ పులి పూర్ణచంద్రరావు, గని రక్షణ అధికారి ఎజీ శివప్రసాదరావు, గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, జెకెఓసి ఫిట్ కార్యదర్శి నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద ఉధృతిని పరిశీలించిన మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** ఆదివారం రాత్రి కురిసిన కుండపోత వర్షం కారణంగా పట్టణంలోని గాయత్రీ నగర్ లోనికి వరద నీరు చేరి ప్రధాన రహదారి జలమయంగా మారి వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు సోమవారం రహదారిపై పొంగిపొర్లుతున్న వరద ఉధృతిని పరిశీలించి రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు పలు సూచనలు చేశారు. దిశలోనె వరద నీరు రోడ్డుపైకి ప్రవహించకుండా కట్టడి చేసే దిశలో అధికారులు సహకరించాలని ఆయన కోరారు. ప్రవహిస్తున్న వరద ఉధృతికి ఇటీవల చేపట్టిన సప్టా పనులు సరిపోవటం లేదని పూర్తిగా సమస్యను రూపుమాపే దిశలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ఆయన అధికారులకు సూచించారు. ఎగువ ప్రాంతం నుంచి ప్రవహిస్తున్న వర్షపు నీరును అరికట్టే దిశలో బాలాజీ థియేటర్ వద్ద గతంలో పూడ్చివేసిన సప్టాను మరల ఏర్పాటు చేసి అటు నుంచి ప్రవహించే నీటిని కోమాళ్ళ చెరువులోనికి వెళ్లేలా చర్యలు చేపడితే ప్రధాన రహదారిపైకి వర్షపు నీరు చేరే అవకాశం ఉండదని ఆయన తెలిపారు.

# సీజనల్ వ్యాధులు అరికట్టాలి ఐద్వా




**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా పట్టణ కమిటీ సమావేశం టౌన్ అధ్యక్షురాలు అన్నవరపు ఇందిరా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు అరికట్టాలని గత వారం రోజులుగా ఎడతెరపు లేని వర్షాలు కారణంగా రహదారులు మూసుకొని పోవడం ఇల్లు మునిగిపోవడం అనేక రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉన్నది పనులు లేక ఇల్లు గడవక అరణ్య గోచరంగా ప్రజలు నివసిస్తున్నారు. ఇంటింటికి జ్వరాలు వాంతులు విరోచనాలు ఇంటింటికి ఇబ్బంది పడుతున్నారని కావున కొత్తగూడెం పట్టణంలో అన్ని వార్డులలో గల్లి గల్లికి బ్లీచింగ్ చెల్లించి ఇంటింటికి బ్లడ్ టెస్ట్ లు చేయించి ప్రతి ఒక్కరికి మందులు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు డి లక్ష్మి, సందకూరి లక్ష్మి, వాణి, అన్నవరపు పద్మ, మెరుగు విజయలక్ష్మి, నందిపాటి రజిత, మరికంటి సువర్ణ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎంపీడీఓ తాళ్లూరి రవి



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) :** మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందున మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జూలూరుపాడు ఎంపీడీఓ తాళ్లూరి రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాలకు వరదతొ పారుతున్న వాగులు, కాలువలు దాటి వెళ్లే ప్రయత్నం చేయవద్దని,ఉధృతంగా ప్రవహించే లోతట్టుగా ఉన్న వంతెనల వద్దకు వెళ్లవద్దని సూచించారు.వర్షాలకు తడిసిపోయిన విద్యుత్ స్తంభాలదగ్గరికి వెళ్ళ వద్దని,తేమకు విద్యుత్ సరఫరా జరిగి ప్రమాదం సంభవిచే అవకాశం ఉంటుందని, జాగ్రత్త వహించడం అవసర మని తెలిపారు. ఎప్పటికప్పుడు వాతావరణం సమాచారాన్ని అధికారిక ప్రకటనల ద్వారా తెలుసుకుని అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ తాళ్లూరి రవి మండల ప్రజలను కోరారు.

సూర్య

మంగళవారం 2, సెప్టెంబర్ట్, 2025

# కాంగ్రెస్ కుట్ర నుండి కాళేశ్వరాన్ని కాపాడుకుందాం





**తెలంగాణకు నీళ్లు అందించిన అపర భగీరథుడు కేసీఆర్ పై నిందలా ?**

**రాష్ట్రమంతా యూరియా సమస్యతో రైతులు అవస్థ పడుతుంటే మరోసారి డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజలదృష్టి మరల్చడం కోసమే ఘోష్ కమిషన్ నివేదికలి**

**ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఘోష్ కమిషన్ నివేదికను రేవంత్ రెడ్డి ప్రభుత్వం హడావిడిగా అసెంబ్లీలో అర్ధరాత్రి రెండుగంటల సమయంలో ప్రవేశపెట్టిందని, కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ఖండిస్తూ భారతరాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం ఇల్లందు నియోజకవర్గ కేంద్రమైన ఇల్లెందు పట్టణ, మండల కేంద్రాలలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ హరిప్రియ నాయక్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాల ముందు ఇల్లందు పట్టణ, మండల పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఈ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, ఉద్యమనేత సిలివేరి సత్యనారాయణలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చా రాజకీయాలకు పాల్పడుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టులో అన్ని కంపార్ట్మెంట్లు పనిచేస్తున్నాయని, 665 పేజీలున్న నివేదికపై మాట్లాడేందుకు తగిన సమయం ఇవ్వకుండా, రాజకీయ కుట్రకోణంలో రాష్ట్ర ప్రజలందరూ అసెంబ్లీని చూడకుండా నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్టును సీబీఐకి అప్పగించడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. సిబిఐ, ఈడీలతో దేశ రాజకీయాల్లో అత్యంత ప్రమాదకరమైన స్థితిలో ఉందన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలు వస్తున్నాయి అంటేనే ఈసిబిఐ ఈడీలతో దాడులు చేస్తుస్తూ రాజకీయ లబ్ధి పొందుతున్నారని చెప్పిన రేవంత్ రెడ్డి అర్ధరాత్రికి రాత్రి కాళేశ్వరం కేసును సీబీఐకి ఎలా అప్పగిస్తారని ప్రశ్నించారు. ఆంధ్ర బనకచర్లకు ల్యాండ్ క్లియర్ చేసేందుకే మోడీ చంద్రబాబు రేవంత్ చేతులు కలిపి పన్నిన దుష్టపన్నాగమే ఇది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ పది సంవత్సరాల పరిపాలనలో మూడున్నర లక్షలకోట్ల అప్పులు చేస్తే కేవలం 18నెలల కాలంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండున్నర లక్షలకోట్ల అప్పు చేసిందని కేసీఆర్ తొలి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మూడున్నర లక్షలకోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారని ప్రతిసంక్షేమం ప్రతిగడపకు చేరిందని మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420 దొంగ హామీలతో గద్దెనెక్కి చేసిన అప్పులతో తెలంగాణ రాష్ట్రంలో చేసింది ఏమిటని ఎద్దేవా చేశారు. 20నెలలుగా మేడిగడ్డను ఎందుకు రిపేరు చేయలేదని ప్రస్తుతానికి అక్కడ 10 లక్షల క్యూసెక్కుల నీరు ఉన్నాకూడా ఎందుకు కొట్టుకొని పోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏరకంగానైనా బురదచల్లాలని కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. తెలంగాణ రాకముందు ధాన్యం ఎన్నివేల మెట్రిక్ తన్నులు పండిందనీ నేడు ఎన్ని లక్షలమెట్రిక్ టన్నులు పండిందని తెలంగాణ ధాన్య భాండాగారంగా మారడానికి, అలాగే తెలంగాణ ఆర్థికంగా పురోగతి చెందడానికి కూడా కాలేశ్వరం ఉపయోగపడిందో ఈ ఒక్క ఉదాహరణ చాలనీ కాళేశ్వరం ప్రాజెక్టు రైతాంగానికి ఎలా ఉపయోగపడిందో రైతాంగానికి తెలుసునని అలాంటి కాలేశ్వరం ప్రాజెక్టు మీద బురద జల్లాలని ప్రయత్నిస్తే ఖచ్చితంగా తెలంగాణ రైతాంగ ప్రజలు ఈప్రభుత్వానికి తగినరీతిలో బుద్ధి చెబుతారని వారు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలువేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, 11వ వార్డు మాజీ కౌన్సిలర్ జెకె శీను, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, తెలంగాణ ఉద్యమ నాయకుడు, లకావత్ దేవిలాల్ నాయక్, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి, ఖమ్మంపాటి రేణుక, పిఎసిఎస్ చైర్మన్ బండారి శీను, 2వ వార్డు మాజీ వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి,6 వార్డు మాజీ కౌన్సిలర్ తోట లలిత శారద,13 వార్డు మాజీ కౌన్సిలర్ కడకంచి పద్మావతి, 15వార్డు మాజీ కౌన్సిలర్ చీమల సుజాత, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బరావత్ లాల్ సింగ్, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత, ఉపాధ్యక్షురాలు, కడగండ్ల నారాయణమ్మ, పింకీ లోదు,బొపి. భాగ్యలక్ష్మి, మదర్ బి, కుమారి మౌనిక, మాజీ కోషన్స్ సభ్యులు కోకు సరిత, సోషల్ మీడియ, యువజన నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కడకంచి వీరస్వామి, కొండ రవికాంత్, భూక్య సురేష్, ఇల్లందు మండలం ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, నీలం రాజశేఖర్, వరరమేష్, చందపాషా, నూతంకి వీరభద్రం, రఘువీర్రెడ్డి, రాచపోయిన తిరుపతిరావు, మీరజ్ బేగ్, లక్క ఉపేందర్, మాజీ కోఆప్షన్ సభ్యులు మసూద్ రబ్బు, బజారు సత్యనారాయణ, కోక్కు వెంకట్ బొడ్డుపల్లి సతీష్, సమంత్, సల్మా, రెహానా, శ్రీదేవి, విజయ, గోకేటి పద్మ, వేముల కుమారి, మైదం.శ్రావణ్, గౌస్ పాషా, చిర్ర. ఉపేందర్, సలీం, విజయ్, మోయిన్ పాషా, కామేపల్లి పోశాలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి డైరెక్టర్గా ఇల్లందు మండలం కట్టుగూడెం ఆదీవాసీ ముద్దుబిడ్డ



**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** ఇల్లందు మండలం కట్టుగూడెం గ్రామంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు సింగరేణి సంస్థలో డైరెక్టర్ గా మోకాళ్ళ తిరుమలరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య హైదరాబాదులో తిరుమలరావుని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. 139 సంవత్సరాల సింగరేణి సంస్థలో మొదటి ఆదీవాసి బిడ్డగా ఇల్లందు మండలానికి చెందిన మొకాళ్ళ తిరుమలరావు ఉన్నత స్థాయికి ఎదగడం హర్షణీయం అని, ఆదివాసీ బిడ్డలు, నియోజకవర్గ ప్రజలు గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిగ్రీ ప్రవేశానికి గడువు పెంపు

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీలో ప్రవేశ గొడవను ఈ నెల 12 వ తేదీ వరకు పెంచినట్లు శ్రీ రామచంద్ర కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి పద్మ, కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్ తెలియజేశారు. డిగ్రీలో ప్రవేశానికి సెప్టెంబర్ 12వ తేదీ చివరి తేదీ అని ఇంటర్ ఓపెన్ ఇంటర్ ఐటిఐ డిప్లమా ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ సంవత్సరం నుండి కొయ్య, చెంచు ట్రాన్స్ జెండర్, దివ్యాంగులకు ఉచితంగా అడ్మిషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో మొదటి, రెండవ సంవత్సరము ఫీజు గడువు ఈనెల 12వ తేదీ వరకు ఉన్నట్లు తెలియజేశారు.

# గణపతి మండపం వద్ద అయ్యప్ప స్వామి భజన కార్యక్రమాలు

**భజనలో పాల్గొన్న రాష్ట్ర ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -** గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాత పాల్వంచ గడియ కట్టలోని ఉత్సవాల మండపంలో స్వామి వారి సన్నిధిలో ఆదివారం రాత్రి అయ్యప్పస్వామి,గణపతి భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ప్రముఖ పూజారి కందాల సింహాద్రి ఆనందకుమారా ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్పస్వామి దేవస్థానం గురుస్వాములు బందెల శ్రీనివాస్,మల్లెల నాగేంద్రం,ఆర్కెస్ట్రా మున్నా ఆధ్వర్యంలో భజన గీతాలు ఆలపించారు.ఈ భజన కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్వాల తో పాటు గురుస్వాములను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బర్ల అన్వేష్, కొండపల్లి నాగరాజు, రౌండ్ల శంకర్ రెడ్డి, బట్ట సాగర్, మాడి శెట్టి జయంత్, బట్ట మణికంఠ, భూతం జగన్, గూడపాటి ప్రవీణ్, కట్టా శ్రీను, పిల్లల బాలాజీ, కాంగ్రెస్ నాయకులు కందుకూరు రాము, పైడిపల్లి మహేష్, అలెక్స్, గ్రామ పెద్దలు ముత్యాల కోటేశ్వరరావు, పాశం నసరయ్య, పొందిల శేషగిరి, బర్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా ఆగస్టు నెల బొగ్గుఉత్పత్తి వివరాలు వెల్లడించిన జీఎం



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) -** సింగరేణి ఇల్లందు ఏరియాలో ఆగష్టు నెలలో 46శాతం బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు జీఎం కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు స్థానిక జిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆగస్టునెల బొగ్గుఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జియం వి.కృష్ణయ్య వెల్లడించారు. ఆగస్టు 2025 నెలకు నిర్దేశించిన బొగ్గుఉత్పత్తి 3.93 లక్షల టన్నులకు గాను 1.79లక్షల టన్నుల బొగ్గుతీసి మొత్తం 46శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.16 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.45 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్సిహెచ్పి ద్వారా 1.25, ఇల్లందు ఏరియాలో మొత్తం 1.86 లక్షల టన్నులబొగ్గు బట్వాడా చేయడం జరిగిందనీ తెలియజేశారు. ఆగస్టు నెలలో 4రేకుల ద్వారా బొగ్గురవాణా చేసామని ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గులక్ష్యం 14.41 లక్షల టన్నులకుగాను 10.66 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 74శాతంతో ఉన్నామనీ స్పష్టం చేశారు. రక్షణతో కూడిన బొగ్గుఉత్పత్తికి కృషిచేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులు, ఉద్యోగులకు జియం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6 వ తేదీన అతిథి అధ్యాపకుల ఇంటర్వ్యూలు

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల ఇంటర్వ్యూలను ఈనెల 6 తేదీన నిర్వహిస్తున్నట్లు శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ తెలియజేశారు. శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్ లో ఒకటి డైరీ సైన్స్ లో ఒకటి ఖాళీలు ఉన్నట్లు తెలియజేశారు. పైన తెలిపిన సబ్జెక్టులకు ఈ నెల 6వ తేదీ లోపల బయోడేటా ఫామ్ ను రామచంద్ర కళాశాలలో అందజేయవలసిందిగా కోరారు. ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు పీజీలో 50% బిసి ఓసి అభ్యర్థులకు పీజీలో 55 శాతం ఉండాలని, అదేవిధంగా పిహెచ్డి లేదా నెట్ లేదా సెట్ ఉన్నవారికి అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు.

# ఆదివాసి పేదల పత్తి పంటను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి






## పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు, దౌర్జన్యాలు ఆపాలి : సిపిఐ

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,అనంతరం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మందెరికలపాడు గ్రామం ఆదివాసి పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములలో ఉన్న పత్తి పంటను ఫారెస్ట్ అధికారులు కొందరి కిరాయి మనుషులను వెంటబెట్టుకొని 2 ఎకరముల పత్తి చెట్లను పీకి వేసి పంట ధ్వంసం చేశారని. ఉలవనూరు (బంజర) గ్రామానికి చెందిన పూణెం రమేష్ కు చెందిన మూడు ఎకరాల పత్తి పంటను పీకి ధ్వంసం చేశారన్నారు.ఆరు కాలం కష్టపడి, వేల రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేసుకుంటున్న పంటను కాత, పూత దశలో ధ్వంసం చేయడం దుర్మార్గమని సాగులో ఉన్న రైతులకు ఎటువంటి సమాచారం లేకుండా కిరాయి మనుషులతో పంటను ధ్వంసం చేయడమే కాకుండా సాగుదారులపై దౌర్జన్యానికి పూనుకోవడం ఫారెస్ట్ అధికారులకు సరైనది కాదని అన్నారు. పాల్వంచ మండలంలో, పట్టణ పరిధిలో అడవిని నరికి, గుట్టలను ప్రోక్లైన్ లాంటి భారీ యంత్రాలతో తవ్వి, వేల కొద్ది లారీల మట్టి దందా చేస్తున్నా...ఆ తవ్విన స్థలాన్ని రియల్ ఎస్టేట్లు బినామీ పేర్లతో ఆక్రమిస్తున్నా.కనీసం కన్నెత్తి కూడా చూడని (చూడలేని) ఫారెస్ట్ అధికారులు ఆదివాసి పేదలపై నిర్దాక్షణంగా దాడులు చేసి పంటలు పాడుచేసి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజన, గిరిజనేతర పేదలు సాగు చేసుకుంటున్న పోడు భూములలో పంటలను ధ్వంసం చేయడాన్ని వెంటనే ఆపివేయాలని లేనియెడల పెద్ద ఎత్తున పోడు సాగుదారులతో సంబంధిత కార్యాలయాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం పాల్వంచ మండల కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, నాయకులు పగిడిపల్లి సంజీవరావు, రామారావు, రైతులు మడకం కృష్ణ, పద్దం దేవయ్య, పదం భీమయ్య, తాటి లక్ష్మయ్య, మడకం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ వర్కర్స్ కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




## కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి

### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి.

### పాల్వంచ లో బిల్డింగ్ వర్కర్స్ మహాసభ.

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** బిల్డింగ్ వర్కర్స్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే ప్రత్యేక నిధులు కేటాయించి వారి సంక్షేమాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో బిల్డింగ్ వర్కర్స్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కే సత్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ ప్రజల నివాసం ఉండడానికి అహర్నిశలు శ్రమటోడ్చి కష్టపడి భారీ భవనాలు నిర్మిస్తున్న బిల్డింగ్ వర్కర్స్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రోజు వారి కూలీ చాలీచాలని పరిస్థితుల్లో పనులు దొరక్క అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలు దృష్టిలో పెట్టుకొని సంక్షేమ భోజనం ఏర్పాటు చేసి కుటుంబాల ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ వర్కర్స్ బడ్జెట్లో నిధులు కేటాయించి వారి యోగక్షేమాలపై ఖర్చు చేయాలని వారు అన్నారు అనారోగ్యం పాలైతే వైద్యం కోసం ఎన్ని రకాల వైద్యం అందాల హెల్త్ కార్డులను కేటాయించాలని, రూ 50 లక్షల బీమా కలిగించేలా ప్రత్యేక హోదా ఏర్పాటు చేయాలని వారన్నారు. ప్రమాదవశాత్తు గాయపడిన ఒకవేళ మరణించిన ప్రభుత్వ పరంగా ఆదుకునేలా అన్ని రకాల సంక్షేమలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కార్మికుడికి ఉచితంగా ఐడెంటిటీ కార్డులు ఏర్పాటు చేయాలన్నారు. కరోనా తర్వాత జీవితాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ విధానాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు మహిళలకు పురుషులకు సమానంగా కూలీలు అందేలా ప్రభుత్వ పరంగా చట్టం చేయాలన్నారు బిల్డింగ్ వర్కర్స్ సమస్యల పట్ల వారి సమస్యల పరిష్కారం కోసం సిఐటియు తరఫున కళలవారి ఉద్యమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులకు న్యాయం చేసే విధంగా వేతనాలు తగ్గించేలా వాన పనికి సమాన వేతనం మందేలా చర్యలు తీసుకోకుండా వారి జీవితాలతో చెలగడం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్భవించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ కే సత్య పట్టణ కమిటీ సభ్యులు గుర్రం రాములు, బిల్డింగ్ రంగం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏంటి రెండు సర్ప రాజేష్, ఎస్ కుర్మయ్య, తాటి వెంకటేశ్వర్లు, ఉబ్బనపల్లి రాములు, జి శ్రీను, అన్నయ్య, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్

### కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్



**కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్)–** ఈ నెల 3వ తారీఖున చంద్రుగొండ మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు వారు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపట్టడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఒక ప్రకటనను విడుదల చేశారు. వివిం బంజర నుండి చంద్రుగొండ మీదుగా కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూరు , జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం చేరుకోవాలి.అదే విధంగా కొత్తగూడెం నుండి వివిం బంజర వైపు ప్రయాణించే వాహనదారులు జూలూరుపాడు, ఏన్కూరు, తల్లాడ, కల్లూరు మీదుగా ప్రయాణించాలని కోరారు.ఈ ట్రాఫిక్ డైవర్షన్ మూడవ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రిపర్యటన సందర్భంగా వాహనదారుల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు తలెత్తకుండా, ట్రాఫిక్లో చిక్కుకోకుండా పోలీసు వారు చేపట్టే ట్రాఫిక్ డైవర్షన్ను గమనించి ప్రజలు సహకరించాలని డిఎస్పీ ఈ సందర్భంగా కోరారు.

# సీఎం పర్యటన జయప్రదం చేయండి

## కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కేకే శ్రీను, పూనెం శ్రీను పిలుపునిచ్చారు. ఈ నెల 3న భద్రాద్రి జిల్లా చంద్రుగొండ మండలం దామరచర్లలో నిర్వహించే సీఎం బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతు చుంచుపల్లి మండలం ధన్ బాద్, రుద్రంపూర్, గౌతమ్ పూర్, పెనగడప, 3ఇంక్లైన్ , ప్రశాంతి నగర్, చుంచుపల్లి తండా తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి బుధవారం చండుగొండ మండలంలోని బెండలపాడు గ్రామంలో ఇంద్ర మహిళ గృహప్రవేశం కార్యక్రమం అనంతరం దామరచర్ల లోని ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. ఈ సభకు ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను శ్రేణులను తీసుకువెళ్లేలా నాయకులు కృషి చేయాలన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించిన ఐఎన్‌టి యుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)** కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి కార్మిక ప్రాంతమైన సత్తుపల్లి పి.వి.ఎన్, కాలనీ, వనమా నగర్,5 ఇంక్లైన్, రుద్రంపూర్ ఎం.హెచ్–2 , ధన్బాద్ ఏరియాలలో ఉన్న గణేష్ మండపాలను ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఐఎన్టీయూ సీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ సోమవారం గణేష్ మండపాలను సందర్శిం చారు. ఈ క్రమంలో సత్తుపల్లి పివిఎన్ కాలనీ, రుద్రంపూర్ ఎం.హెచ్–2 ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో కార్మికులందరూ, వారి కుటుంబ సభ్యులు, పూజా కార్యక్రమలలో పాల్గొని, దేవుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. అందరికీ ఆయురారో గ్యాలు,అష్టఐశ్వర్యాలతో, ప్రశాంత జీవితం కొన సాగించాలని,ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా సహాయ సహకారాలు అందించ డానికి సిద్ధంగా ఉంటానని, ఈ సందర్భంగా తెలియజేశారు.

## కాళేశ్వరంపై రాజకీయ కుట్ర : రావులపల్లి రాంప్రసాద్



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ –** కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని సీబీఐకి అప్పగించడం బీజేపీ, కాంగ్రెస్ రాజకీయ కుట్రలో భాగమేనని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ స్పష్టం చేశారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గొప్పగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లను తరలించడానికి చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా రేవంత్ రెడ్డి నడుచుకుంటున్నారన్నారు. సీబీఐ విచారణ పేరుతో కేసీఆర్, హరీష్ రావులను ముట్టుకుంటే తెలంగాణ ప్రజలు సహించబోరని, ఇందుకు కాంగ్రెస్, బీజేపీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాంప్రసాద్ హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ తప్పుడు ప్రచారం చేసి తెలంగాణ పేరు ప్రతిష్ఠల్ని మంటగల్పడమే కాక,ఈ అంశాన్ని సీబీఐ విచారణకు సిఫార్సు చేయడాన్ని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లను తరలించే కుట్రలో భాగమేనని ఆయన పేర్కొన్నారు.

## సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎంగా తిరుమలరావు బాధ్యతల స్వీకరణ

### అభినందనలు తెలిపిన సి, ఎండీ బలరామ్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలో డైరెక్టర్ ఈ అండ్ ఎం గా నియమితులైన మోకాళ్ల తిరుమలరావు సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో ఈ అండ్ ఎం శాఖ ఎంతో కీలకమైన పాత్ర కలిగి ఉందని, ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పూర్తి పని గంటలు యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలలో భాగంగా పెద్ద ఎత్తున సోలార్, థర్మల్ ప్రాజెక్టులతోపాటు ఇతర రంగాల్లోకి విస్తరిస్తోందని, ఈ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. తనపై నమ్మకం ఉంచి సంస్థలో ఉన్నత స్థానానికి ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి మోకాళ్ల తిరుమలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.సంస్థ లక్ష్యాలకు కట్టుబడి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు తమ శాఖ సమర్థంగా పనిచేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.